



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 175 పేజీలు - 08

ఆదివారం, సెప్టెంబర్ 17, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# కృష్ణమ్మ తాండవం

# కేసీఆర్ మురిపెం



## - పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభం



**మహబూబ్‌నగర్ (ప్రశ్న న్యూస్)** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. నార్లాపూర్ వద్ద తొలి పంపు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. డెలివరీ సిస్టర్న్ వద్ద సీఎం, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణా జలాలు నింపిన కలశాలకు వేద పండితులు పూజలు చేశారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లాలోని 12.30 లక్షల



ఎకరాలకు సాగు, తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని (పీఆర్ఎల్ఐఎస్)కి రూ.35 వేల కోట్ల అంచనా వ్యయంతో 2015లో తెలంగాణ సర్కారు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.

### సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించిన

6లో

# భావప్రకటనా స్వేచ్ఛ విద్వేషంగా మారొద్దు

## ఉదయనిధి సనాతన వ్యాఖ్యలపై మద్రాస్ హైకోర్టు

- సనాతన ధర్మంపై సదస్సుకు ఉదయనిధి స్టాలిన్
- రెండు వారాల కిందట చేసిన వ్యాఖ్యలపై దుమారం
- భావప్రకటన విద్వేషాలను రెచ్చగొట్టకూడదన్న కోర్టు

6లో



# స్కిల్ స్కామ్ సూత్రధారి చంద్రబాబే



## - అడ్డంగా దొరికిపోయి బుకాయింపులా

- నిడదవోలులో సీఎం జగన్ పర్యటన
- వైఎస్సార్ కాపు నేస్తం నిధుల విడుదల
- చంద్రబాబు అరెస్ట్‌పై ఘాటు వ్యాఖ్యలు

**తూ. గోదావరి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు గత 45 ఏళ్ల నుంచి దోపిడీనే రాజకీయంగా మార్చుకున్నారన్నారు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని ఆడియో టేపుల్లో బ్లాక్ మనీ పంచుతూ అడ్డంగా దొరికారన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో వైఎస్సార్ కాపు నేస్తం ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల అకౌంట్‌లోకి విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. సాక్ష్యాధారాలతో సహా దొరికినా బుకాయిస్తున్నారని ఆయన దొంగతనాల్లో వీరంతా

6లో

## ఒకే దేశం ఒకే ఎన్నికపై

# స్పీడ్ పెంచిన కేంద్రం

### - సెప్టెంబర్ 23న తొలిభేటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఒకే దేశం, ఒకే ఎన్నికపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టిన కమిటీ కీలక ప్రకటన చేసింది. సెప్టెంబర్ 23న తొలిసమావేశం నిర్వహించనున్నట్లు స్వయంగా రామ్‌నాథ్ కోవింద్ వెల్లడించారు. ఇప్పటికే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా రామ్‌నాథ్ చేసిన ఈ ప్రకటన ఆసక్తి రేపుతోంది. సెప్టెంబర్ 1వ తేదీన ఈ ప్యానెల్‌ని ఏర్పాటు చేసింది కేంద్రం. ఇప్పటి వరకూ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వేరువేరుగా జరుగుతున్నాయి. ప్రతి రాష్ట్రంలో ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదే విధానాన్ని చాలా ఏళ్లుగా అనుసరిస్తున్నారు. అయితే ఇలా వేరువేరుగా కాకుండా ఒకేసారి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు నిర్వహించాలన్నదే ఒకే దేశం, ఒకే ఎన్నిక ముఖ్య లక్ష్యం. దాదాపు నెల రోజులుగా దీనిపై కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ నెల 18-22

6లో

### బీఆర్ఎస్‌కు రాజీనామా..

## కాంగ్రెస్‌లో చేరిక

- బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పిన తుమ్మల
- ఇంతకాలం సహకరించినందుకు కేసీఆర్‌కు ధన్యవాదాలు
- ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీకి సీనియర్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుడ్ బై చెబుతూ, రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపించారు.

6లో

## హైదరాబాద్‌లో కాంగ్రెస్

# సీడబ్ల్యూసీ మీటింగ్

- హాజరైన కాంగ్రెస్ ప్రముఖులు
- ఘన స్వాగతం పలికిన రేవంత్, వెంకట్ రెడ్డి, భట్టి
- పలు కీలక అంశాలపై చర్చించిన సీడబ్ల్యూసీ
- జమిలికి వ్యతిరేకంగా నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగరంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తొలి రోజు సమావేశం ముగిసింది. దేశంలోని తాజా రాజకీయ పరిణామాలు, తెలంగాణలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలపై కీలకంగా చర్చించారు. వీటితోపాటు మణిపూర్ అల్లర్లు, చైనాతో సరిహద్దు సమస్య, ఇండియా కూటమిలో సీట్ల పంపిణీపై తొలిరోజు సమావేశాల్లో నేతలు చర్చించినట్లు సమాచారం. కాగా, జమిలి ఎన్నికలను సీడబ్ల్యూసీ వ్యతిరేకించింది. త్వరలో జరిగే రాష్ట్రాల ఎన్నికలపై రెండో రోజైన ఆదివారంనాటి సమావేశంలో చర్చించనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో సందర్భంగా అంశాలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చిదంబరం, జైరాం

6లో

### జగన్ నువ్వెంత.?

# నీ బతుకెంత.?

### - పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు

- మంగళగిరిలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం
- జగన్ మానసిక పరిస్థితి బాగాలేదని వ్యంగ్యం
- కేంద్రం మానసిక వైద్యులను పంపాలని సూచన
- జగన్ పరిస్థితి ఏ డాక్టర్ ను అడిగినా ఇదే చెబుతారని వ్యాఖ్య

6లో



## చంచల్ గూడలో నీ ములాఖత్ లు మర్చిపోయావా జగన్?

- చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టారన్న లోకేశ్
- సిగ్గులేని జన్మ నీది అంటూ సీఎం జగన్ పై ఫైర్
- ములాఖత్-మిలాఖత్ అంటూ పంచ్ డైలాగులు కొడుతున్నాడని కామెంట్
- నీ బాబే మా బాబును ఏం చేయలేకపోయాడు అంటూ వ్యాఖ్యలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు అరెస్ట్, తదనంతర పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ పర్యటనకు వెళ్లిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఏపీ సీఎం జగన్ ను విమర్శిస్తూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. 42 వేల కోట్ల రూపాయల ప్రజాధనం దోచేసి 38 కేసుల్లో ఏ1 గా ఉండి చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి, అక్రమ అరెస్టు చేయించిన సిగ్గులేని జన్మ నీది అంటూ మండిపడ్డారు. ములాఖత్-మిలాఖత్ అంటూ పంచ్ డైలాగులు కొడుతున్నావు చంచల్ గూడలో

6లో

## అమిత్ షాతో

# పీవీ సింధు భేటీ

### - యువతకు స్ఫూర్తి అని ట్వీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కేంద్ర మంత్రి అమిత్ షాను కలిశారు. సంపర్క్ సే సంవర్ధన్లో భాగంగా బ్యాండ్మిటన్ క్రీడాకారిణి పీవీ సింధులో అమిత్ షా, కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. పీవీ సింధుతో భేటీ అనంతరం అమిత్ షా స్పందించారు. సింధు అద్భుతమైన క్రీడాకారిణి. ఆమె అసాధారణమైన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో దేశం గర్వించేలా చేసిందన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ కు

# నిరసనగా

### - ఓఆర్ఆర్ పై కార్లతో ర్యాలీగా వచ్చిన ఐటీ ఉద్యోగులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఐయామ్ విత్ బాబు అంటూ ఐటీ ఉద్యోగులు, టీడీపీ సానుభూతిపరులు ఓఆర్ఆర్‌పై చేయాలనుకున్న ర్యాలీని పోలీసులు కట్టడి చేశారు. హైదరాబాద్ నానక్?రామ్?గూడలోని ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి కారు ర్యాలీ ప్రారంభం అయ్యేలా ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ పోలీసులు పూర్తి స్థాయిలో కట్టడి చేశారు. ర్యాలీ కోసం వచ్చిన ఎవర్నీ ఔటర్ పైకి అనుమతించలేదు. ముందుగానే పోలీసులు అనుమతి నిరాకరించారు. మధ్యాహ్నం నుంచి తనిఖీలు ప్రారంభించారు. నానక్ రామ్ గూడ ఓఆర్ఆర్ ఎంట్రీ వద్ద కార్లను ఆపి ర్యాలీ కోసం వచ్చే వారిని దారి మళ్లించారు. అప్పటికీ కొంత మంది ఓఆర్ఆర్‌పైకి వెళ్లి టీడీపీ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్లను అనుమతించకపోవడంతో పలువురు టీడీపీ సానుభూతిపరులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చంద్రబాబుకు మద్దతుగా నిర్వహిస్తున్న నిరసనలపై పూర్తి స్థాయిలో కట్టడి విధిస్తున్నారు హైదరాబాద్ పోలీసులు బుధవారం విప్రో జంక్షన్ లో నిర్వహించిన నిరసన ర్యాలీకి పెద్ద ఎత్తున ఐటీ ఉద్యోగులు తరలి వచ్చారు. ఈ ర్యాలీని పోలీసులు సీరియస్ గా తీసుకోలేదు. ఎవరు వస్తారులే అనుకున్నారు. కానీ వందల మంది రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. అప్పటికప్పుడు అందర్నీ పంపించి వేశారు. కానీ అప్పట్నుంచి ఓ సారి మణికొండ.. మరో సారి కూకట్ పల్లి ఇలా జరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం

6లో

ప్రజాప్రశ్న

హైదరాబాద్, ఆదివారం 17, సెప్టెంబర్ 2023

# జన సేన మియాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా హరినాయక్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) జనసేన పార్టీ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా ఆంగోత్ హరి నాయక్ ను జనసేన పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మాధవరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు విశేష కృషి చేస్తానని తెలిపారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

**- మట్టి వినాయకులను పంచిన ఆర్కేవై టీం సభ్యుడు గంగల చంద్రశేఖర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని ఆర్కేవై టీం సభ్యుడు,బిజెపి నాయకులు గంగల చంద్రశేఖర్ యాదవ్ అన్నారు.పర్యావరణ హితమే లక్ష్యంగా శనివారం కొండాపూర్ డివిజన్ రాఘ వేంద్ర కాలనీలోని ఏ బ్లాక్,బి బ్లాక్ లలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్(ఆర్కే వై) ఆదేశాల మేరకు చంద్రశేఖర్ యాదవ్ ఆర్ కే వై టీం సభ్యులు వినాయక చవితిని పురస్కరించికొని డివిజన్ ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన,అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సీఎం కేసీఆర్ అధికారికంగా నిర్వహించాలి

**- ఏబీవీపీ**

**- రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ విద్యార్థుల ర్యాలీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారిగా నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏబీవీపీ విద్యార్థులు శనివారం మియాపూర్ మదీనాగూడ నుండి గంగారం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిజం ఏలుబడిలోని కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో వారి వారి ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది కాలేజీ విద్యార్థులతో పాటు జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రావణ్, కూకట్‌పల్లి విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ తరుణ్, మియాపూర్ కార్యదర్శి అనూక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బస్తీ, కాలనీలలో మౌలిక వసతులు,అభివృద్ధికి పెద్దపీట

**-కార్పొరేటర్ హమీద్ పటేల్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కొండాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీ,బస్తీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.శనివారం మార్తాండ్ నగర్ లో రూ.20 లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన నూతన అంతర్గత రోడ్ల పనులను హామీద్ పటేల్ స్థానికులతో కలిసి పరిశీలించారు.అందులో భాగంగా మిసభా ఉల్ ఖురాన్ హష్మీయా మదర్శకు వెళ్లి కావాల్సిన సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. అందులో చదువుతున్న పిల్లలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి బస్తీ, ప్రతి కాలనీలలో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తూ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేస్తున్నామన్నారు.డివిజన్ పరిధిలో ప్రతి బస్తీ, కాలనీలలో దాదాపుగా 80 శాతం రోడ్లు పూర్తి చేశామని,మిగిలిన 20 శాతం రోడ్లు పూర్తి చేసి, కొండాపూర్ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్,మొహ్మద్ అలీ, తాడేం మహేందర్, సయ్యద్ ఉస్మాన్,సంజీవ,అజ్జు,చాంద్, హషం పటేల్,సలీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై కదిలిన కాంగ్రెస్ నేతలు

**సాయి నగర్ కాలనీలో సమస్యల వెల్లువ**

**మునిసిపల్ కౌన్సిల్ చేతగాని తనమన్న**

**పీసీసీ నేత మ్యాడం బాలకృష్ణ**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ పట్టణంలోని రోడ్ల సమస్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. శనివారం నాడు పీసీసీ అధికార ప్రతినిధి మేడం బాలకృష్ణ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు పట్టణంలోని సాయినగర్ లో కలియ తిరిగారు. రోడ్ల సమస్యలు తెలుసుకున్నారు. గుంతలమయమైన రోడ్లను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ చేతకానితనం వల్ల సమస్యలు పెరిగాయని ఆరోపించారు. డ్రైనేజీ సమస్యలుఎక్కువయ్యాయని, ఫలితంగా దోమలు వ్యాపించి ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సలర్ ఐతరం నర్సింలు, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, విక్రమ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భరత్ గౌడ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతాప్ప, సంజీవ్, దేవిప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజ్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాదూర్ నవీన్, మహిపాల్, నవీన్, బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధుసూదన్, రాజు, మధుతారక్, శాలిపేట రాజు, అనిల్, రాజు, జాకీర్, శ్రీకాంత్, జాకార్య, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను అందజేసిన..!!

**కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

**యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) టీపిసిసి ఉపాధ్యక్షులు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రంగంపేట సొసైటీ ఆవరణలో కౌడిపల్లి బ్లాక్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలని ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించాలని కోరారు మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడంతో కులవృత్తులపై ఆధారపడిన కుమ్మరులకు ఎంతో సహకారం అందుతుందని కౌడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు

## నేడు తుక్కగూడ సభను విజంతం చేయాలి

**మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )నేడు జరగబోయే తుక్కు గూడా విజయబేరి సభ కు కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను .కార్యకర్తలను ప్రజలను అధిక సంఖ్యలో పాల్గొనడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం కూడా తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీసుకొనే అవసరం ఎంతైనా ఉంది..తెలంగాణ ప్రజలు అటు కేంద్రం ప్రభుత్వం పైన ఇటు రాష్ట్ర ప్రభుత్వం పైన వ్యతిరేక మొదలైందని వారు కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు తెలిపారు బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలు ద్వారానే తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం త్వరలోనే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు బొంద పెట్టడం ఖాయమని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగరి మల్లేశం గౌడ్. ఉపడాక్షులు ముత్యం గారి గోవర్ధన్ పట్లూరి అనిల్ కుమార్ .పైతరా సర్పంచ్ సంతోష్ ఏళ్లేష్.మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగాసాని మహేశ్వర్ రెడ్డి. సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్య నాయక్.బీసీ సెల్ మండల నాయకులు ఆగం గౌడ్.రంగం పెట్ పిఏసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందపుర్ జనర్ధన్ రెడ్డి. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్. మండల కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సమీర్. అశోక్ ఆయు బ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# పండుగల విశిష్టత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



తార్నాక(ప్రశ్న న్యూస్)పండుగల విశిష్టత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని నారాయణ పాఠశాల ఏజీఎం బాల పరమేశ్వర్ అన్నారు. తార్నాక నారాయణ ఈ- -టెక్నో పాఠశాలలో వినాయకచవితి పండుగ పురస్కరించుకొని గణపతి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు శివపార్వతులు, సుబ్రహ్మణ్యస్వామి, వినాయకుడు వేషధారణలతో వినాయక చవితి పండుగను ఎందుకు జరుపుకుంటారో దాని విశిష్టత గురించి నాటకీకరణ ద్వారా చక్కగా విద్యార్థులందరికీ కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పాఠశాల ఏ.జి.యం. బాలపరమేశ్వర్ మాట్లాడుతూ ఇలాంటి పండుగలు పాఠశాలలో ముందుగా జరిపించడం ద్వారా విద్యార్థులలో పండుగల ప్రాముఖ్యత, సంస్కృతీ, సాంప్రదాయాల గురించి వారికి అవగాహన వస్తుందని ఆయన వివరించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ లక్ష్మీభవాని, ప్రిన్సిపల్ పర్వీన్, ఈ-చాంప్స్.వి.పి, మేరి, ఏ.ఓ, మహేందర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన కృషి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ కేంద్రంలో ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ ధర్పల్లి మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన కృషి ఫలితంగా 33 కోట్ల 15 లక్షలతో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు.

ఈ ఆసుపత్రి వల్ల సిరికొండ మండలం,ధర్పల్లి మండలం చుట్టుపక్కల 60 గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు మంత్రి హరీష్ రావు జిల్లా పర్యటనలో భాగంగా ధర్పల్లి గ్రామానికి మరో వారం రోజుల్లో రానున్నారని ఆయన తెలిపారు. ధర్పల్లి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలికంగా వేరే భవనాన్ని చూస్తున్నామని అప్పటివరకు అందులో వైద్య సేవలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్,ఎంపీపీ నల్ల సారిక హనుమంతురెడ్డి, మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్, స్థానిక సర్పంచ్ బాలరాజు, సోసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖబాడ్దార్ కోనేరు చిన్ని

## పొంగులేటి పేరు ఉచ్చరించే అర్హత కూడ నీకు లేదు

**కేసీఆర్, కేటీఆర్ లను బండ బూతులు తిట్టిన సందర్భాలు మర్చిపోయావా..?**

**కోనేరుపై నిప్పులు చెరిగిన పొంగులేటి అనుచరుడు మద్దెల సుధీర్**



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) 2018లో నీకు టికెట్ రాలేదన్న కారణంతో 2014 ఎన్నికల్లో బాలసాని లక్ష్మినారాయణను కాదని నీకు టికెట్ ఇచ్చిన నామా నాగేశ్వరావుకు గౌరవం ఇవ్వకుండా అవాకులు చేవాకులు మాట్లాడిన కోనేరు చిన్ని నేడు పొంగులేటి శ్రీనన్న గురించి, తుమ్మల నాగేశ్వరావు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని మద్దెల సుధీర్ కోనేరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడైన కోనేరు సత్యనారాయణ తాను బిఆర్ఎస్ పార్టీలో చేరకముందే ఆ పార్టీ నాయకుడిని అంటూ ప్రచారం చేసుకోవడమే ఒక వింత అయితే పార్టీ కండువా కప్పుకోకుండా ప్రెస్ మీట్లు పెట్టి తలా తోక లేకుండా మాట్లాడటం మానుకుంటే మంచిదన్నారు. బీజేపీ పార్టీలో ఉన్నన్ని రోజులు కేసీఆర్, కేటీఆర్ లను తిడుతూ, అధికార పార్టీ పథకాలపై విమర్శలు చేసిన కోనేరు నేడు అదే కేసీఆర్ కేటీఆర్ ల మెప్పు కోసం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై విమర్శలు చేస్తే సహించబోమన్నారు. ఖబడ్దార్ కోనేరు సత్యనారాయణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడంటూ పొంగులేటి అనుచరుడు మద్దెల సుధీర్ కోనేరుపై నిప్పులు చెరిగారు. తన తండ్రి కోనేరు నాగేశ్వరావు పేరు చెప్పుకుంటూ తిరిగే చిన్నికి కాంట్రాక్టర్ స్థాయి నుండి ఎదిగి నేడు లక్షలాది మంది గుండెచప్పుడుగా మారిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురించి మాట్లాడే నైతికత హక్కు కోనేరు చిన్నికి లేదన్నారు. కాంట్రాక్ట్ ల కోసం, కొత్తగూడెం ఎమ్మెల్యే పదవి వ్యామోహంతో ఇప్పుడు కేసీఆర్ ని పొగుడ్తున్నావ్ అనేది వాస్తవం కాదా అని ఆరోపించారు. శ్రీనివాస రెడ్డి పేరును కూడా ఉచ్చరించే అర్హత లేని కోనేరు నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేదిలేదన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేకపోతే శీనన్న అభిమానులు ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

## అంగన్వాడి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి




జగిత్యాల (ప్రశ్న న్యూస్) రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరువధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపి వారిని ఉద్దేశించి భోగ శ్రావణి మాట్లాడుతూ, కనీస వేతనంగా 26 వేల రూపాయలు చెల్లించాలిఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ,ఇటీవల అంగన్వాడి హెల్పేర్ నర్సమ్మ గారు సమ్మెలో పాల్గొని మరణించడం చాలా బాధాకరం అని అన్నారు అంతరం వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారు,అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదు. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారు,కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిట్యూడ్ చెల్లిస్తున్నారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదు. 2018 అక్టోబర్ లో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు 1500/-లు, హెల్పర్లకు 750 /-లు, మినీ వర్కర్లకు 1250/-లు కేంద్ర ప్రభుత్వం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్ తో సహా చెల్లించాల్సి ఉంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ టీచర్లను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఓటు అనే ఆయుధంతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని.రానున్నది బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం తప్పకుండా మహిళా సంక్షేమ దిశగా అడుగులు వేసేలా పనిచేస్తామని తెలియజేసుకుంటూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు రాజ్యాంగ విరుద్ధం

- చంద్రబాబుపై కక్షతోనే అక్రమ కేసు
- అక్రమఅరెస్టులతో అడుకోలేరు
- సైకో పోతాడు -చంద్రబాబు వస్తాడు
- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జి .విజయ్ కుమార్
- చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన
- ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు




ఓజిలి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బుకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ ఎక్కడికక్కడ రోడ్డెక్కు తున్న జనాగ్రహాన్ని సీఎం జగన్ ప్రభుత్వం ఆక్రమ అరెస్టులతో అడ్డుకోలేదని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జి .విజయ్ కుమార్ నాయుడు అన్నారు. సులూరుపేట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'బాబుతో నేను' కార్యక మంలో భాగంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలోమద్దతు తెలిపి నిరాహార దీక్షలో పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసుతో అక్రమ అరెస్టు చేశారంటూ వైసిపి ప్రభుత్వం సైకో జగన్ మోహన్ రెడ్డి పాలన నిరంకుశంగా వ్యవహరిస్తోందంటూ ఆయన అన్నారు. అనంతరం మాట్లాడుతూగతంలో ఎన్నడూ లేనివిధంగా చంద్రబాబుకు అక్రమంగా అరెస్టు చేసిన జగన్ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా అగ్రవ జ్వాలలు ఎగసి పడుతున్నాయన్నారు. రాష్ట్రం ప్రస్తుతానికి చీకటిలో ఉంద న్నారు. వెలుగులు తీ స ు క ు రా వా ల ం టే చంద్రబాబు రావాల న్నారు.తెదేపాకు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని వైకాపా ప్రభుత్వం దొంగదారులు వెతుకుతోందన్నారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. చంద్రబాబుపై మోపిన ఒక్క అభియోగాన్ని జగన్ ప్రభుత్వం నిరూపించ లేకపోయిందన్నారు. దేవుని దయతో చంద్రబాబు తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెడతార న్నారు. చంద్రబాబుపై ఎలాంటి ఆధారాలు లేకుండా కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు గతంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, రెండున్నర లక్షల మందికి శిక్షణ ఇచ్చి, 80వేల మంది యువత మెరుగైన ఉద్యోగాలు పొందేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ అనేది లేకుండా చేసి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగడం దుర్మార్గం అని అన్నారు.

ఈ కార్యక్రమంలోఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జి. విజయ్ కుమార్ నాయుడు ,ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాలసత్య వరప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, ఖలీల్ ,పవిత్ర రెడ్డి,అర్జున్ రాజు,కార్తీక్ రాజు,అల్లా బక్షు,వినోద్ కుమార్, సుబ్రమణ్యం రాజు, మల్లికార్జున రాజు, మోహన్.రాజు ,మల్లీ, పేరంసెట్టినాగయ్య, ధనుంజయ ,కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వంకాయలప్రభాకర్ నాయుడు, సుధాకర్ రెడ్డి,శంకర్ రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా కేసీఆర్

## తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్ద పీట

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా కేసీఆర్ సర్కార్ ఉంటుందని దేనికి ఐదవ అధైర్య పడకండి అని అన్నారు. ఆశ, అంగన్వాడి, కాంటాక్ట్ లెక్చరర్ల, హెల్త్ ఉద్యోగులు ఇలా అందరికీ న్యాయం జరిగిందని, ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముజ్తబా ఫౌండేషన్ సేవలు అద్భతం ఎమ్మెల్యే మాధవరంకృష్ణ రావు

రోగాలకు సామాన్యుడైన, సంపన్నుడైన తేడా ఉండదు
ప్రస్తుత సమాజంలో ఆరోగ్య భీమా తప్పని సరి.
ఫాస్ట్ పుడ్ తో దరి చేరుతున్న
రోగాలు, అసిడిటీ వల్ల అన్ని సమస్యలే
ఆధునిక జీవన పోరాటంలో
చెమటోడ్చక రుగ్మతలు దరి చేరుతున్నాయి
బోయిన్పల్లి డివిజన్లో పాయిలె
ట్ ప్రాజెక్టుగా ముజ్తబా ఫౌండేషన్ ఆధ్వర్యంలో
వెయ్యి మందికి కార్డులు పంపిణీ
బోయిన్పల్లికే కాదు నియోజక
వర్గానికి ముజ్తబా సేవలు అవ
సరం మాధవరం కృష్ణారావు.
కులం కాదు సమస్య ముఖ్యం,అందరు అర్హులే




కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం లోఉన్న బోయిన్పల్లి డివిజన్ లోబృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే మాధవరంకృష్ణారావు. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరికీ అవసరమైయ్యేది ఆరోగ్య భీమా.తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రతి కార్మికుడికి ఉచితంగా రెండు లక్షల ఆరోగ్య భీమా పథకం కింద అందజేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుగుర్తు చేశారు.అలాగే సభ్యసమాజం లో "కుల,మతాలకు అతీతంగాకొన్ని స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించడం చాలా గొప్ప విషయం .ఈ నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో పెద్రప్రజానికం ఎక్కువ ఉన్న విషయం అందరికి తెలిసిందే.ఈ రోజు ముజ్తబా హెల్ప్ ఫౌండేషన్ఆధ్వర్యంలో బోయిన్పల్లి డివిజన్ లో ఉన్న ప్రజలకి ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, అలాగే ఆ ఫౌండేషన్ అధినేతను నేను అభినందించడమే కాకుండా వారిని శాలువాతో సన్మానం చేయాలన్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.అలాగే త్వరలో కూకట్పల్లి నియోజకవర్గంమొత్తం ముజ్తబా హెల్ప్ ఫౌండేషన్ ఆరోగ్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.అదిగాకజంటనగరాల్లో ఈ సంస్థకు సంబంధించిన ముప్పై శాఖలుఉన్నట్లు ఆయన వెల్లడించారు.మొదటి విడతలో వెయ్యి మంది కి ఆరోగ్యభీమా కార్డులుఅందజేస్తున్నట్లు ఇందులోభాగంగా, మొదటిగా ఓ నిరుపేద కుటుంబానికి చెందినవ్యక్తి కి ఎమ్మెల్యే మాధవరంకృష్ణారావు చేతులు మీదుగా అందజేశారు.అలాగే రెండో విడతలో మరో వెయ్యి మంది కి అందజేస్తాంఅంటున్నారు సంస్థ నిర్వాహకులు.ఈ కార్డు ద్వారా లబ్ధిదారులకు లాభం చేకూరుతుందనికూకట్పల్లి నియోజకవర్గంమైనారిటీ అధ్యక్షుడు ఇజాజ్ బాయ్ పేర్కొన్నారు.ఈ శిబిరానికి బోయిన్పల్లి డివిజన్ ప్రాంతంప్రజలు సుమారు రెండు వేల పైచిలుకు వచ్చినట్లు బోయిన్పల్లి డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు ఇజాజ్ బాయ్,బోయిన్ పల్లి బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రీ జంగయ్య, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి డివిజన్ జనరల్ సెక్రటరీ హరి నాథ్, బిఆరెఎస్ సినియర్ నాయకులు పోచయ్య,అయిలీమట్టి శ్రీను,చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలి

: సీనియర్ సివిల్ జడ్జి పి. సంయుక్త -ఏకలవ్య మోడల్ గిరిజన గురుకుల పాఠశాలలో

విద్యార్థులకున్యాయ విజ్ఞాన సదస్సు



ఓజిలి (ప్రశ్న న్యూస్)విద్యార్థులకు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నాయుడుపేట సీనియర్ సివిల్ జడ్జి పి . సంయుక్త అన్నారు. ఓజిలి మండలంలోని వెంకట్ రెడ్డి పాలెం పంచాయితీ పరిధిలోని వాకాటి వారికండ్రిక లోని ఏకలవ్య మోడల్ గిరిజన గురుకుల పాఠశాలలో ఓజిలి ఎస్సై డి ఆదిలక్ష్మిఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు . ఆమెకు మోడల్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రజనీకుమారి. ఘనస్వాగతం పలికారు. అనంతరం పూల మాలలు వేసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి సంయుక్త పాల్గొన్నారు. ఈ సదస్సులో నాయుడుపేట సీనియర్ సివిల్ జడ్జి పి. సంయుక్త మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలగాలన్నారు. చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవా లన్నారు. ర్యాగింగ్ పట్ల దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు వాటి పట్ల దూరంగా ఉండాలని ఎథిక్స్ ఫాలో అవ్వాలని ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాలు నిండిన వారు లైసెన్స్ ఉంటేనే వాహనం నడపాలని విద్యార్థులకు కోరారు.

మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో విద్యార్థులు చక్కగా చదువుతూ, లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, వారు కన్న కళలను నెరవేర్చాలని సూచించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ప్రేరణ కలిగించే స్టోరీలను చదవాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం కాలంలో సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.మహిళలపై హింస పెరిగిపోతున్న నేపథ్యంలో చట్టాలపై అవ గాహన ఎంతో అవసరమన్నారు. ప్రేమ, పెళ్లి పేరుతో చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని విద్యార్థులకు సూచించారు. మహిళలకు అండగా ఉండేం దుకు నిర్భయ, దిశచట్టం, అనేక చట్టాలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు బాల్య వివాహాల నిరోధక చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాల న్నారు. విద్యాహక్కు, గృహహింస, నిర్భయ చట్టాలపై కూడా చైతన్యం కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషోర్, మరియు లాయర్ పార్థసారథి, ప్రిన్సిపల్ రజిని కుమారి, ఓజిలి ఏఎస్ఐ. రాధా, పోలీస్ సిబ్బంది పెంచలయ్య, సునీల్ ,అఖిల్, విద్యార్థిని ,విద్యార్థులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా పట్టు విడేదిలే అధికారులని తిప్పి పంపించిన ప్రజలు

## ప్రజలకు అండగ సిపిఎం పార్టీ



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు మండలంలో గత కొద్ది రోజులుగా మండపాక సమీపములో ప్రభుత్వ భూమిలో వాజేడు మండల ప్రజలు ఉండడానికి గుడుకోసం పాకలు నిర్మించారు. ప్రజలకు అండగా సిపిఎం పార్టీ నిలిచింది ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రజల బ్రతుకులకు ఏటువంటి మర్పులు లేవు తాతలు తండ్రులు రెండు సెంట్ల భూమి కష్టపడి సంపాదిస్తే అందులో నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు ప్రతిపార్టీ జెండాలు మోసేది మిమే గాని మాకు ఉండడానికి సెంటు భూమిలేని స్థితిలో వున్నం మగోడు ఎనాయకులకు చెప్పిన మా బ్రతుకులు ఏక్కడ ఎసిన గొంగడి అక్కడే అన్నట్లు వున్నది మామీద ఎన్నికేసులు పెట్టిన మమ్మలని భయభ్రాంతులకు గురి చేసిన మయానక సిపిఎం పార్టీ వున్నది అనే విజయం మర్చి పోవద్దు మాకు మాప్రయణం ఇకనుండి యర్రజెండ తోని అని ప్రజలు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఎం వాజేడు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి 200 కార్ల తో తరలివెళ్ళిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) కొల్లాపూర్ లో జరిగిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నుండి 200 కార్లతో భారీ కాన్వాయ్ ర్యాలీ తో బయలుదేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నీటికి ఇబ్బంది లేకుండా ఎన్నో గొప్ప ప్రాజెక్టులను నిర్మించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని గ్రామాల్లో కాలువలు చెరువులు నీటితో కలకలాడుతున్నాయని పంటలు బాగా పండుతున్నాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కరెంటు కష్టాల వల్ల పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కరెంటు కష్టాలు తొలగిపోయి రైతులు సంతోషంతో ఉన్నారని ఇలాంటి ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడ చూడలేదని తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏ ఇతర రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టడం లేదని తిరిగి కేసిఆర్ ని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి చేస్తామని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు, నాయకులు ,అభిమానులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓజిలి మండల వైసీపీ కన్వీనర్ గా పాదర్తి హరినాథ్ రెడ్డి

**- కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

ఓజిలి (ప్రశ్న న్యూస్)ఓజిలి మండల వైసిపి కన్వీనర్ గా నియమితులైన పాదర్తి హరినాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఓజిలి మండలం వైసీపీ కన్వీనర్ గా నియమితులైన పాదర్తి హరినాద్ రెడ్డి శనివారం నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాదర్తి హరినాద్ రెడ్డికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఓజిలి మండల వైసిపి నాయకులతో సఖ్యతగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం కోసం ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పాదర్తి హరినాథ్ రెడ్డి ఎమ్మెల్యే కిలివెట్టి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజీవయ్య నాకు ఈ మండల కన్వీనర్ ఇవ్వడం పట్ల అభినందనలు తెలియజేశారు.





పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని హరినాథ్ రెడ్డి అన్నారు. తన మీద నమ్మకం ఉంచి మండల పార్టీ కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన పార్టీకి జగనన్న కు,సంజీవన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని హరినాథ్ రెడ్డి తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషిచేసి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో సంజీవన్నను,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు సహాయ సహకారాలు అందించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మిత్రులకు,నాయకులకు, అభిమానులకు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి ,వైసిపి నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి, మారం రెడ్డి ముత్యాల రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పోషణ మాసంలో భాగంగా ఘనంగా ఉత్సవాలు సంబరాలు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం సంబరాలు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. దీనిలో భాగంగా అంబేద్కర్ నగర్ సెక్టార్ లోని అంబేద్కర్ నగర్ పాఠశాలలో పోషణ మాసం ఉత్సవాలని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, స్థానిక కౌన్సిలర్ ఆకునూరి విజయ నిర్మల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, సూపర్వైజర్ అంజలి, అంగన్వాడీ టీచర్లు ,డిస్ట్రిక్ హబ్ పర్ ఉమెన్ ఎంపవర్మెంట్ దేవిక , త్రివేణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజు అంగన్వాడీ ఆయాలు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని దానిలో భాగంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రీస్కూల్ పిల్లలకు ఆరోగ్యలక్ష్మి లో భాగంగా మంచి నాణ్యమైన పోషకాహారం వేడి భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇంకా ఈ కార్యక్రమంలో భాగంగా బాలామృతము పప్పు పాలు ఎగ్స్ మొదలైనటువంటి అన్ని రకాల సంపూర్ణ పోషకాహారం అందించడం జరుగుతున్నదని వివరించారు. ఇందులో భాగంగా పాలు మరియు ఎగ్స్ 30 రోజులకు ఇవ్వబడుతుందని మిగతావి అంగన్వాడి కేంద్రం పనిచేసిన ఎన్ని రోజులు ఇస్తారని వివరించారు. అలాగే స్థానికంగా లభించే కూరగాయలను ప్రతిరోజు తప్పనిసరిగా తాజా కూరగాయలను తీసుకుంటూ తాజా ఫలాలను తీసుకోవాలని సూచించారు. ఋతువులను బట్టి వచ్చే పండ్లు జామ, నిమ్మ, బత్తాయి ,బొప్పాయి సపోటా లాంటి స్థానిక ఫలాలను తీసుకోవాలని అలాగే చిక్కుళ్ళు, అలసందలు, బఠాణీలు, బబ్బర్లు, క్యారెట్ లాంటి కూరగాయలతో పాటు తోటకూర, ఆకుకూర, బచ్చలి కూర ,పాలకూర లాంటి ఆకుకూరలు కూడా తీసుకోవాలని సూచించారు. అలాగే చిరుధాన్యాలు ఆయన జొన్నలు సజ్జలు రాగులు, కొర్రలు లాంటి ఆహార పదార్థాలను ప్రతిరోజు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు టి హెచ్ ఆర్ పంపిణీ చేయడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ బషీర్ బాగ్‌లో అరెస్ట్

## దరువుతో దద్దరిల్లిన ముషీరాబాద్ పీఎస్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)గత కొన్నేళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పై ఆమోదం తెలుపకుండా పెండింగ్లో పెడుతున్న కేంద్రం వైఖరిని నిరసిస్తూ ధర్నాలు,రాస్తారోకోలునిర్వహించిన ప్రయోజనం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మహా దీక్షలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో నిన్న బషీర్ బాగ్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ విగ్రహం వద్ద నిరసన మహా ధర్నా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడుగోవింద్ నరేష్ మాదిగ మాట్లాడుతూ నిజంగా ప్రజల ప్రయోజనాల కోసమే చట్టసభలు ఉంటే ఆ దేవాలయం లాంటిపార్లమెంటు లో కోటి మందిమాదిగ ప్రజల ఆకాంక్ష అయినఎస్సీ వర్గీకరణ బిల్లు తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేశారు.ఎన్డీయే ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలోఒకటి ఎస్సీ వర్గీకరణ.గతంలోదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చినా, ఇంతవరకు బిల్లు ఆమోదం పొందుకపోవడం దళిత జాతికి అన్యాయమే అన్నారు.యుపిఏ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే చేవెళ్ల లో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ను మాదిగ ప్రజలు విశ్వసించాలంటే సిడబ్ల్యుసి లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.సిఎం కేసిఆర్ మాదిగ జాతి ద్రోహిగా మరోసారి నిరూపించుకున్నారు.మహిళా, బిసి రిజర్వేషన్ బిల్లు మీద పార్లమెంటులో ఒత్తిడి తేవాలని బిఆరెఎస్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేసిన సిఎం కేసిఆర్, ఎస్సీ వర్గీకరణ బిల్లు పై ఎందుకు విస్మరించాడని ప్రశ్నించారు.ఇది జాతి ద్రోహిగా అభివర్ణించారు.చట్టసభల్లో బిసిలకు యాభై శాతం ఎమ్మెల్యే టికెట్లు ఎందుకు ఇవ్వలేదన్నారు.ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై.అశోక్ మాదిగ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్నాయకులు పాల్గొన్నారు.అలాగే ఈ నెల పద్దెనిమిది నుంచిఇరవై రెండు వరకు జరిగే అత్యవసర శీతాకాల సమావేశాల్లోనే ఎన్డీయే ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును హౌస్ లోప్రవేశ పెట్టాలని అశోక్ మాదిగ డిమాండ్ చేశారు.అదిగాక (యూపిఏ) కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో వర్గీకరణ బిల్లువచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుని ఎన్డీయే ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశాల్లో వర్గీకరణ తీర్మానం చేయాలి.తెలంగాణ సిఎం కేసిఆర్ అత్యవసరంగా అఖిలపక్షం ఢిల్లీలో బిల్లు పై చర్చించాలన్నారు.అలాగేహైదరాబాద్ వస్తున్న బిజెపి పెద్దలు అమిత్షా వర్గీకరణ బిల్లు పై స్పష్టమైన హామీ ప్రకటనచేయాలి.జాతికోసం ఇరవై తొమ్మిది సంవత్సరాలుగా అహర్నిశలు పోరాటం చేస్తున్నఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ,ఏ మాత్రం బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సారీ శీతాకాల సమావేశాల్లో బిల్లును ఆమోదించని జాతీయపార్టీలకు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ గుణపాఠం

తప్పదని హెచ్చరించారు.బషిర్‌బాగ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేస్తున్న క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు.పీఎస్సు ముందు దరువుతో ఎమ్మార్పీఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ తనదైనశైలిలో ఆట, పాటలతో జరుగుతున్న అన్యాయాన్నిఎండకట్టారు.దళితుల పట్ల పాలకులకి ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందనిఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై.అశోక్ అక్రమ అరెస్టులతో నిర్భంధాలతో,ఉద్యమాన్ని అణిచి వేయలేరని, వర్గీకరణ బిల్లు ఆమోదం అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ,కో–ఇన్చార్జ్ మంద మధుకర్మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు అజిత్ కల్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై.అశోక్ మాదిగ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్నాయకులు పాల్గొన్నారు.అలాగే ఈ నెల పద్దెనిమిది నుంచిఇరవై రెండు వరకు జరిగే అత్యవసర శీతాకాల సమావేశాల్లోనే ఎన్డీయే ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును హౌస్ లోప్రవేశ పెట్టాలని అశోక్ మాదిగ డిమాండ్ చేశారు.అదిగాక (యూపిఏ) కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో వర్గీకరణ బిల్లువచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుని ఎన్డీయే ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశాల్లో వర్గీకరణ తీర్మానం చేయాలి.తెలంగాణ సిఎం కేసిఆర్ అత్యవసరంగా అఖిలపక్షం ఢిల్లీలో బిల్లు పై చర్చించాలన్నారు.అలాగేహైదరాబాద్ వస్తున్న బిజెపి పెద్దలు అమిత్షా వర్గీకరణ బిల్లు పై స్పష్టమైన హామీ ప్రకటనచేయాలి.జాతికోసం ఇరవై తొమ్మిది సంవత్సరాలుగా అహర్నిశలు పోరాటం చేస్తున్నఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ,ఏ మాత్రం బిజెపి



ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సారీ శీతాకాల సమావేశాల్లో బిల్లును ఆమోదించని జాతీయపార్టీలకు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ గుణపాఠంతప్పదని హెచ్చరించారు.బషిర్‌బాగ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేస్తున్న క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు.పీఎస్సు ముందు దరువుతో ఎమ్మార్పీఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ తనదైనశైలిలో ఆట, పాటలతో జరుగుతున్న అన్యాయాన్నిఎండకట్టారు.దళితుల పట్ల పాలకులకి ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందనిఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై.అశోక్ అక్రమ అరెస్టులతో నిర్భంధాలతో,ఉద్యమాన్ని అణిచి వేయలేరని, వర్గీకరణ బిల్లు ఆమోదం అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ,కో–ఇన్చార్జ్ మంద మధుకర్మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు అజిత్

# బ్యాటరీలపై దొంగల చూపు

**ఏలూరు** ఏలూరు నగరంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన దొంగలు, ఇంటి ముందు ఉంచిన ఇన్వర్టర్, వాహన బ్యాటరీలను ఎత్తుకుపోయారు. దొంగతనం దృశ్యాలు సి సి ఫుటేజ్ లో రికార్డ్ అయ్యాయి. ఏలూరులో వాహనాలలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పగటి పూట రెక్కి చేసి, రాత్రి వేళల్లో వాహనాల్లో బ్యాటరీలను చోరీలకుపాల్పడుతున్నారు. ఇళ్ల దగ్గర విలువైన బ్యాటరీలను తెల్లవారే సరికి వాహనాల్లో పోతుండడంతో యజమానులు లబోదిబో అంటున్నారు. చేసేది ఏమిలేక అప్పులు చేసి మరో బ్యాటరీలను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఏలూరు పోలీసులు బ్యాటరీ దొంగలపై దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు.

దుర్మార్గ పాలనకు తగిన బుద్ధి ప్రజలే చెబుతారు

## తెదేపా సీనియర్ నాయకులు ఉలిగయ్య ముత్తిరెడ్డి

**కౌతాళం** దుర్మార్గపు పాలనకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అక్రమ అరెస్టుకు నిరాశిస్తూ నీ వెంట మేము నీకోసం మేము అంటూ నాలుగవ రోజు రిలే నిరాహార దీక్షలు తెదేపా సీనియర్ నాయకులు ఉలిగాయ్య,ముత్తు రెడ్డి, రామిరెడ్డి, చేపట్టారు. శనివారం హాల్వి గ్రామంలో నిరాహార దీక్షలో వారు మాట్లాడుతూస్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడి వెంటనే విడుదల చేయ్యాలని ఆంధ్ర రాష్ట్రం మొత్తం అండగా ఉందని, మీరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన జయించి మరల 2024 లో అధికారం చేపట్టి మీరు చేసిన అరచక, అక్రమ ,అన్యాయాలను తిప్పికొట్టాడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రతి గ్రామానికి వెళ్ళి సామాన్య ప్రజలకు వివరిస్తాము అని తెలియజేశరు. మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు ఉలిగయ్య ముత్తు రెడ్డి మరియు రామిరెడ్డి ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు సురేశ్ నాయుడు, సతీశ్ నాయుడు, లాక్కే గోవిందు, గోట్టయ్య,చిన్న సిద్ధప్ప,హాల్వి సిద్ధప్ప,రామలింగన్న,కురువ వీరేష్,నగేశ్,హనుమంతు, రామన్ గౌడ్,మల్లప్పగౌడ్,దర్గా మౌల,కిచిడి చన్నప్ప,సన్నప్ప, మూకన్న మరలి,మహాదేవ మరియు తెలుగు యువత నర్సిరెడ్డి ముకాన్న, విజయ, రమంజీ ,రోహిత్ చూడి,సోము లింగేష్, మహీంద్రాగౌడ్,రమేష్ బారికి,ఖాదర్ బాషా,రాష్పుత్ర గుండా,నాగేంద్ర,మణి వడ్డే చన్నప్ప,వడ్డే రవి,మండలములోని గ్రామ నాయకులు,కార్యకర్తలు మరియు తెలుగు యువత పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# మానేరు మూల వాగు నేల మీద విరిసిన 'తొలితరం'ఎర్ర మందారాలు

**సామాన్యులు సాయుధులై తిరగబడ్డ వీరుల చెరగని జ్ఞాపకాలు**

**సెప్టెంబర్ 17 సందర్భంగా ప్రశ్న న్యూస్ ప్రత్యేక కథనం**



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) చరిత్ర మరుగున పడిన ఎన్నో విషయాలు ఈ తరం గుర్తించకపోవచ్చు. గడిచిపోయిన కాలం నిండా ఎందరో మట్టి మనుషుల వీరోచితమైన త్యాగాలను చరిత్రను మట్టి పదిలం చేసింది. ప్రజలను చైతన్యవంతులను చేసిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాట కాలం 1946బి1951 అక్టోబర్ దాకా జరిగిన రైతాంగ పోరాటాలు ప్రపంచ విప్లవోద్యమాలకు ప్రేరణగా నిలిచాయి. 3000 గ్రామాలను విముక్తం చేయడంతో పాటు లక్షల ఎకరాల భూములను పేదలకు పంచింది. ఆ మహత్తర పోరాటంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కీలకంగా పనిచేసి ప్రాణాలనుప్రాయంగా అర్పించిన కమ్యూనిస్టు నాయకులు ఎందరో ఉన్నారు. ఆనాటి సిరిసిల్లలో మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన నాలుగవ ఆంధ్ర మహాసభలకు బద్దం ఎల్లారెడ్డి కార్యదర్శిగా పనిచేశారు. జిల్లా పరిధిలోని తొలితరం నాయకులు బద్దం ఎల్లారెడ్డి, సింగిరెడ్డి భూపతి రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, అమృతలాల్ శుక్ల. కర్రోళ్ల నర్సయ్య లాంటి ఎంతో మంది నాయకుల నిస్వార్ధమైన త్యాగాలను గుర్తు చేస్తూ "ప్రశ్న న్యూస్" అందిస్తున్న ప్రత్యేక కథనం. ఒకవైపు దేశంలో స్వాతంత్రం కోసం పోరాటాలు జరుగుతున్న కాలం మహాత్మా గాంధీ అహింసాహియుత పోరాటాలతో పాటు ఆనాటి సమాజంలోని ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న కాలం. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలు ప్రజలకు ప్రేరణ అందిస్తున్నాయి. ప్రస్తుతం సెప్టెంబర్ 17 చారిత్రక నేపథ్యం మతోన్మాద రంగు పులుముకుంటుంది. చరిత్ర గమనాన్ని పరిశీలిస్తే భారతదేశంలో 1947 లో విలీనమైన సంస్థానాలకు భిన్నంగా కాశ్మీర్, గుజరాత్ రాష్ట్రంలోని జూనాగడ్, తెలంగాణ సంస్థానాలు ఉంటాయి. నిజాం నవాబు భారత ప్రభుత్వానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17 సంస్థానాన్ని విలీనం చేయక తప్పని పరిస్థితుల వెనుక ఇక్కడ జరుగుతున్న రైతాంగ పోరాటాల ఒత్తిడి ఉన్న విషయం గమనంలో ఉంచుకోవాలి. భారత సైన్యాలు 1951 అక్టోబర్ దాకా ఇక్కడ జరిగిన రైతాంగ పోరాటాలను అణిచివేయడం కోసం తెలంగాణ ప్రాంతంలో నెత్తుటేరులు పారించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ తీరుపై ఇప్పటికి కమ్యూనిస్టులు విమర్శలు చేస్తూనే ఉంటారు. ప్రధానంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామానికి



చెందిన బద్దం ఎల్లారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారు. రైతాంగ పోరాటాల వ్యాప్తిలో ఆయన కీలకంగా పని చేసినట్లు ఆ తరం నాయకులు చెబుతుంటారు. ముఖ్యంగా రజాకారుల దాడులను ప్రజలు మూకుమ్మడిగా తిప్పి కొట్టిన కందెనకుంట చెరువు పోరాటం 1947 సెప్టెంబర్ 17న జరిగిన పోరాటాన్ని ప్రస్తావించవలసి ఉంది. గ్రామంలో బద్దం ఎల్లారెడ్డి సోదరునీతో సహా పదిమంది గ్రామస్తులు ప్రాణాలను కోల్పోయారు. బద్దం ఎల్లారెడ్డి సాయుధ పోరాట అనంతరం కాలంలో కమ్యూనిస్టు పార్టీ నుండి పార్లమెంటు సభ్యునిగా అనంతరం శాసనసభ్యునిగా బాధ్యతలు నిర్వహించి నిస్వార్ధమైన ప్రజానాయకుడిగా ఆదర్శంగా జీవించారు. సింగిరెడ్డి భూపతిరెడ్డి. తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి భూపతిరెడ్డి కమ్యూనిస్టు విలువలకు ప్రతిరూపంగా నిలిచారు ధనిక రైతు కుటుంబం నుంచి వచ్చిన భూపతి రెడ్డి తనకున్న భూములను ప్రజలకు పంపిణీ చేశారు. తొలి ఎన్కౌంటర్ గా చరిత్రలో నిలిచిన హుస్నాబాద్ ప్రాంతంలోని మహమ్మదాపూర్ గుట్టల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో నిజాం రజాకార్లతో పోరాడుతూ ప్రాణాలు విడిచారు. గడ్డం తిరుపతి రెడ్డి, రాఘవరెడ్డి సోదరులు. చందుర్తి మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన వాళ్లు. ధనిక రైతు కుటుంబాన్ని నుంచి వచ్చినవాళ్లే. తెలంగాణ సాయుధ పోరాటంలో తిరుపతిరెడ్డి, రాఘవరెడ్డి సోదరులు చేసిన సాహసాలను ఈ ప్రాంతంలో కథలు కథలుగా చెప్పుకుంటారు. పోరాట కాలంలో నిజామాబాద్ జైలు నుంచి తిరుపతి రెడ్డి సోదరులు తప్పించుకున్న తీరు అప్పట్లో ఈ ప్రాంతంలోని గేరిల్ల యోధులకు ఆదర్శంగా నిలిచిందని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటారు. జీవితమంతా ప్రజల కోసమే ధారబోసిన తిరుపతిరెడ్డి, నారాయణ రెడ్డి లు కమ్యూనిస్టులుగా తమ జీవితాలను ఈ తరానికి ఆచరణగా అందించి పోయారు. అమృత్ లాల్ శుక్ల. ఉపాధ్యాయునిగా పని చేస్తూనే తెలంగాణ సాయుధ పోరాటంలో భాగమై సాగిండు. ఉపాధ్యాయ వృత్తిని వదిలేసి ఆనాడు రైతాంగ పోరాటాలు నిర్మిస్తూ దళ నాయకుడిగా సిరిసిల్ల కేంద్రంగా ఎన్నో విరోచితమైన సాహసాలు చేసినట్టు ఆ తరం నాయకుల



జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చెబుతున్న మాట. ప్రధానంగా రుద్రంగి గ్రామంలో నిజాము మూష్కర్లతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఒకే తూటాతో ఇద్దరినీ హతమార్చిన విషయాన్ని ఈ ప్రాంతంలో ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటారు. తెలంగాణ సాయుధ పోరాట విరమణ అనంతరం అమృత శుక్ల శాసనసభ్యులుగా పిడిఎఫ్(ప్రోగ్రోసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్) నుండి శాసనసభ్యులుగా గెలుపొంది ప్రజలకు సేవలు అందించారు. కర్రోళ్ల నరసయ్య. సమాజంలోని అట్టడుగు వర్గాల నుంచి తెలంగాణ సాయుధ పోరాటంలో దళసభ్యునిగా మొదలై అనేక పోరాటాల్లో భాగమై సాగిండు. కొనరావుపేట మండలం మల్కాపేట్ గ్రామానికి చెందిన నరసయ్య సాధారణ జీవితాన్ని ప్రజలతో మమేకమైన తీరును ఇప్పటికీ గుర్తుచేస్తూనే ఉంటారు. పిడిఎఫ్ నుండి ఆయన కూడా నేరెళ్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా గెలుపొంది ప్రజలకు సేవలు అందించారు. అదే తరానికి చెందిన కో రావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన చేన్నమనే రాజేశ్వరరావు సిరిసిల్ల నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా నాలుగుసార్లు గెలుపొందారు. ఒకసారి టిడిపి నుండి గెలుపొంది ప్రజలకు సేవలు అందించారు. కమ్యూనిస్టు పార్టీ సిరిసిల్ల తొలి శాసనసభ్యులుగా బోయిన్ పల్లి మండలం మనువాడ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కూడా సేవలు అందించారు. ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎంతోమంది ఈ ప్రాంతం నుంచి సామాన్య ప్రజలు నాయకులుగా ఎదిగి వచ్చిన పరిస్థితి ఉంది. ఇంకా ఎందరో వీరుల చరిత్రను వెలుగులోకి తేవాల్సి ఉంది. సెప్టెంబర్ 17 ను గుర్తు చేసుకోవడం అంటే తొలితరం కమ్యూనిస్టు నాయకుల నిస్వార్ధ ప్రజా జీవితాన్ని అసమానమైన వారి త్యాగాలను మననం చేసుకోవడమే. స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీలు తెలంగాణ వీరుల ప్రాణ త్యాగాలను స్వప్రయోజనం కోసం కోసం వాడుకోవడానికి శత విధాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. (నిలువు ఫోటో తెలంగాణ సాయుధ పోరాట కాలంలో మానాల అటవీ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ట్రైనింగ్ క్యాంపుకు సంబంధించి. రెండవది ఆ కాలంలో ప్రజలతో సమావేశమైనా దళం. పైన ఉన్న ఫోటోలు వరుసగా బద్దం ఎల్లారెడ్డి, అమృత లాల్ శుక్ల, కర్రోల్లా నర్సయ్య. గడ్డం తిరుపతి రెడ్డి. కథనంలో సహాయ సహకారాలు అందించిన పరిశోధనాత్మక జర్నలిస్ట్ అల్లే రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు.

# బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీ దీక్షలు ఉధృతం

**బద్వేలు** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా బద్వేల్ లో రిలే నిరాహార దీక్షలు ఉద్యమ స్ఫూర్తితో కొనసాగుతున్నాయి శనివారం అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు మేము సైతం మీ వెంటే అంటూ నినాదాలు చేశారు ఎలాంటి ఆధారాలు లేకపోయినా కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపినట్లు వారు అన్నారు మేధావులు రాజకీయవేత్తలు న్యాయవాదులు రిటైర్డ్ ఐఏఎస్ ఐపీఎస్ ఐ ఆర్ ఎస్ అధికారులు చంద్రబాబు అరెస్టును పండిస్తున్న విద్యార్థులు మేధావులు ప్రజా సంఘాలు వివిధ పార్టీల నేతలు ర్యాలీలు చేస్తున్న ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదన్నారు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ వైకాపా బలహీన పడిందన్నారు జరగబోయే ఎన్నికల్లో వైకాపాకు పుట్టగతులు లేకుండా ప్రజలు చేస్తారని ముందే గుర్తించిన జగన్మోహన్ రెడ్డి కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు జైలుకు పంపినట్లు అమారోపించారు జగన్మోహన్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు జగన్మోహన్ రెడ్డి మరోసారి జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు సొంత బాబాయ్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారు తెలిసి కూడా వారిని అన్ని విధాల కాపాడుతున్నారని ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి లాంటి దిగజారుడు అవినీతిపరుడు ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడ కూడా లేదని పేర్కొన్నారు ఇంకా పలు విషయాల గురించి విజయమ్మ మాట్లాడారు దీక్షలో తెలుగుదేశం పార్టీ యువనేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి డాక్టర్ రాజశేఖర్ మాజీ సర్పంచ్ బిజీవేముల రామచంద్రారెడ్డి అట్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి ఆ మండలానికి చెందిన నాయకులు దీక్షలో కూర్చున్నారు తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు బద్వేలు గ్రామీణ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి బైసాని రవిశంకర్ రెడ్డి సీనియర్ జర్నలిస్టు కెపిఎం భాస్కర్ పిల్లి భాస్కర్ పాల్గొన్నారు

## గవర్నమెంట్, ఉర్దూ, స్పెషల్ పాఠశాలల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్టీలు ప్లేట్ల పంపిణీ

**నంద్యాల** గ్రామంలోని గవర్నమెంట్, ఉర్దూ, స్పెషల్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల భోజన సదుపాయానికి స్టీలు ప్లేట్లు క్లబ్ సభ్యులైన గొల్ల జయకృష్ణ, భవనాసి లక్ష్మీనారాయణ, కొల్లి వేణుగోపాల్ సహాయ సహకారాలతో వితరణ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ అన్ని రంగాలలో రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల తరపున సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని తెలిపారు. క్లబ్ పి.డి.జి శ్రీరామ్ మూర్తి, విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కానాల గ్రామంలోని గవర్నమెంట్, ఉర్దూ పాఠశాలలను ఎంపిక చేసుకుని విద్యార్థినీ విద్యార్థుల భోజన సదుపాయానికి స్టీల్ ప్లేట్లు అందించిన రోటరీ క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ సుధా ప్రసాద్ రెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, సుబ్బరామయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# కృష్ణమ్మ తాండవం.. కేసీఆర్ మురిపెం

అనంతరం కొల్లాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఒకప్పుడు పాలమూరు బిడ్డ హైదరాబాద్‌లో అడ్డా కూలీ. కానీ ఇవాళ పాలమూరుకు పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలు వస్తున్నారు. స్థానికులు ఇక్కడే తమ పొలాలు పని చేసుకుంటున్నారు. పాలమూరు బిడ్డల మారిన ముఖచిత్రం ఇదని కేసీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు ఎంపీగానే తెలంగాణ సాధించాను. ఇది ఒక చరిత్ర. ఈ జిల్లా కిర్తికీరిటంలో శాశ్వతంగా ఉంటుంది. మొత్తం తెలంగాణలో అంచనాలు వేసుకుని, మనకు రావాల్సిన వాటాలు లెక్కలు కట్టుకుని మూడు పెద్ద ప్రాజెక్టులు చేపట్టాం. కాళేశ్వరం, సీతారామ, పాలమూరు ఎత్తిపోతల.. ఈమూడు పూర్తయితే తెలంగాణ వజ్రం తునకలా తయారై దేశానికే అన్నం పెడుతాం. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాళేశ్వరం పూర్తి చేసుకున్నాం. సీతారామ పనులు చకచక జరుగుతున్నాయి. పాలమూరు ఎత్తిపోతల కూడా మూడు నాలుగేళ్ల కిందనే పూర్తయితుండే. కానీ మహబూబ్‌నగర్‌లో ఉండే గత్తర బిత్తర నాయకులు అడ్డుకున్నారు. ఇక్కడ ఉండే దద్దమ్మ రాజకీయ నాయకులు శత్రువులుగా మారి ప్రాజెక్టు పనులను అడ్డుకున్నారని కేసీఆర్ దుయ్యబట్టారు.

### బీజేపీ నేతలపై విమర్శల వర్షం

కేసీఆర్ తన ప్రసంగంలో బీజేపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బస్సులో వస్తున్న సమయంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు బీజేపీ జెండా పట్టుకొని బస్సుకు అడ్డం వస్తున్నరు. ఏం తప్పు చేశాను నేను. ఏం మోసం చేశాం అని కేసీఆర్ ప్రశ్నించారు. నేను ఒక్క మాట అడుగుతున్న బీజేపీ బిడ్డలను. మీకు సిగ్గూ శరం, చీమునెత్తురు, పౌరుషం ఉంటే పెద్ద సిపాయి పార్టీ అని మాట్లాడుతరు. పాలమూరుకు, తెలంగాణకు నీళ్ల గురించి కేంద్రాన్ని అడిగాం. కృష్ణా నదిలో వాటాతేల్చమని ప్రధాని మోడీని కోరాం. ఇంత పెద్ద విశ్వగురువు అని చెప్పుకునే ప్రధాని, మా అంత సిపాయిలు అనే బీజేపీ, ఇక్కడ పెద్ద పెద్ద పోజులు కొట్టే నాయకులు మహబూబ్‌నగర్‌లో ఉన్నరు. వాటా తేల్చేందుకు పదేళ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు రెండు రాష్ట్రాలకు నీళ్లు పంచమని లేఖ రాయించాలి. దానికి మోడీ కుయ్‌మనడు కైమనడు అంటూ కేసీఆర్ విమర్శలు గుప్పించారు. సిగ్గులేని వీల్లు బీజేపీ జెండాలు పట్టుకొని ఇక్కడ తిరుగుతున్నరు. మీకు బుద్ధి ఉంటే ఢిల్లీకి వెళ్లి కృష్ణా ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయించాలి. మా వాటా కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాం. కేంద్రం పిలిపించి సుప్రీకోర్టు కేసును వెనక్కి తీసుకోవాలన్నారు. ఏడాది అయినా అతీగతి లేదు. సిగ్గులేని బీజేపీ నాయకులు మేం జాతీయ ఉపాధ్యక్షులమంటూ అడ్డంపొడువు మాట్లాడుతున్నరు. ప్రజలు వారిని నిలదీయాలి. పాలమూరులో జరిగిన నష్టం చాలు. ఎవరైనా బీజేపీ నాయకులు జెండాలు పట్టుకొని వస్తే నిలదీయాలి. పదేళ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయడం లేదు' అంటూ సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు.

### కొల్లాపూర్‌కు వరాలు

కొల్లాపూర్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. కొల్లాపూర్ పట్టణం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి రూ. 25 కోట్లు మంజూరు చేస్తున్నానని కేసీఆర్ ప్రకటించారు. కొల్లాపూర్‌కు ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంజూరు చేస్తాం. రెండు, మూడు లిఫ్టులు అడిగారు. జిల్ దార్ తిప్ప లిఫ్ట్, బాచారం హై లెవల్ కెనాల్, పసుపుల బ్రాంచ్ కెనాల్ వైడనింగ్, లైనింగ్, మల్లేశ్వరం మినీ లిఫ్ట్ కావాలని అడిగారు. అధికారుల చేత సర్వే చేయించి తప్పకుండా మంజూరు చేస్తామని కేసీఆర్ చెప్పారు. రూ. 10 కోట్లతో బోడగట్టు చెక్ డ్యాంకు రేపే జీవో ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు తీపి కబురు చెబుతున్నాను. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ. 15 లక్షల చొప్పున ప్రత్యేక ఫండ్ మంజూరు చేస్తున్నాను. మంచి కార్యక్రమాలు చేపట్టాలి. మహబూబ్‌నగర్ పట్టణంలో పెద్దగా ఇంజినీరింగ్ కాలేజీలు లేవు. మహబూబ్‌నగర్ పట్టణంలో కూడా జేఎన్‌టీయూ ద్వారా ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. నన్ను ఎంపీగా చేసి, తెలంగాణను సాధించుకున్నాం. కాబట్టి.. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 1000 ఇళ్ల చొప్పున ఎక్కువ ఇస్తాం. ఆర్డర్లు కూడా ఇచ్చాం. ఆ రకంగా నన్ను ఎంపీగా చేసి, తెలంగాణ సాధించేంత యోధుడిగా చేసినందుకు పాలమూరు ఎప్పుడు నా గుండెల్లో ఉంటుంది. భవిష్యత్‌లో కూడా మీ దీవెన ఉండాలని కోరుకుంటున్నాను అని కేసీఆర్ తెలిపారు.

# భావప్రకటనా స్వేచ్ఛ విద్వేషంగా మారొద్దు

మద్రాస్ (ప్రశ్న న్యూస్) సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల వివాదం ఇంకా చల్లారడం లేదు. ఉదయనిధి కామెంట్స్ తర్వాత సనాతన ధర్మంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో మద్రాసు హైకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మం అనేది దేశానికి, రాజుకు, తల్లిదండ్రులకు, గురువులకు, పేదల పట్ల శ్రద్ధతో సహా శాశ్వతమైన విధి అని వ్యాఖ్యానించింది.'సనాతన వ్యతిరేకత' అనే అంశంపై విద్యార్థులు తమ ఆలోచనలను పంచుకోవాలని తమిళనాడులోని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ ఇళంగోవన్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ ఎన్ శేషసాయి కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం కేవలం కులతత్వం, అంటరానితనాన్ని ప్రోత్సహించడమేనని జరుగుతన్న ప్రచారంపై స్పందిస్తూ దీన్ని తిప్పికొట్టాలన్నారు. సమాన పౌరులున్న దేశంలో అంటరానితనాన్ని సహించలేమని జస్టిస్ శేషసాయి పేర్కొన్నారు."సనాతన ధర్మం' ఆదేశ సూత్రాలలో ఎక్కడో అనుమతించబడినట్లు చూసినా రాజ్యాంగంలోని 17వ అధికరణ అంటరానితనం నిర్మూలించ బడిందని ప్రకటించినందున దానికి ప్రస్తుతం చోటు లేదన్నారు. వాక్ స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు అయితే, అది ద్వేషపూరిత ప్రసంగంగా మారకూడదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రత్యేకించి మతప రమైన అంశాలకు సంబంధించినప్పుడు న్యాయమూర్తి దీన్ని పేర్కొన్నారు. ఇలాంటి ప్రసంగం వల్ల ఎవరూ గాయపడకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వెల్లడిం చారు. ప్రతి మతం విశ్వా సం ఆధారంగా ఏర్పడిందని, దాని స్వభావం ద్వారా విశ్వాసం అహేతు కతను కలిగి ఉంటుంద న్నారు. కాబట్టి, మతానికి సంబంధించిన విషయాలలో వాక్ స్వేచ్ఛను ఉపయోగించినప్పుడు, ఎవరూ గాయపడకుండా చూసుకోవడం అవసరమన్నారు. మరో మాటలో చెప్పాలంటే ప్రసంగం ద్వేషపూరిత ప్రసంగం కాదన్నారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

# స్కిల్ స్కామ్ సూత్రధారి చంద్రబాబే

వాటాదారులే అన్నారు. ప్రశ్నిస్తా ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ప్రశ్నించరు అనుకూల మీడియా నిజాలను చూపించరన్నారు. అనుకూల మీడియా చంద్రబాబు అవినీతి పై మాట్లాడదని నిస్సిగ్గుగా చంద్రబాబుకు వీరంతా సపోర్ట్ చేస్తున్నారన్నారు. స్కిల్ కేసులో లేని కంపెనీని ఉన్నట్టుగా ఫేక్ అగ్రిమెంట్ సృష్టించారన్నారు. స్కిల్ స్కామ్ సూత్రధారి, పాత్రధారి చంద్రబాబేనని ఫేక్ అగ్రిమెంట్ తో ప్రభుత్వ ఖజానా దోచేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారని సీమెన్స్ కంపెనీ తమకు సంబంధం లేదని చెప్పిందన్నారు. ఫేక్ అగ్రిమెంట్ దొంగలను ఇప్పటికే ఈడీ అరెస్ట్ చేసిందని ఒత్తిడి తీసుకొచ్చి సంతకాలు పెట్టి నిధులు దోచేశారని ధ్వజమెత్తారు. డొల్ల సూట్ కేసు కంపెనీలకు మళ్లించినట్టు ఈడీ తేల్చిందని ఈడీ అరెస్ట్ చేసినా, ఐటీ నోటీసులిచ్చినా ఇంకా బుకాయిస్తున్నారన్నారు.అవినీతి కేసులో ఆధారాలతో సహా చంద్రబాబు అరెస్ట్ అయ్యారని అక్రమాలు చేసిన వ్యక్తిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్నారు. కోర్టు రిమాండ్ కు పంపితే ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ప్రశ్నించడం లేదని వాళ్ల అనుకూల మీడియా ఈ నిజాలు చూపించదు , వినిపించదన్నారు. చంద్రబాబు పీఏకు ఐటీ నోటీసులు ఇచ్చిందని రూ. 371 కోట్ల ప్రజాధనం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ప్రజాధనం దోచుకున్న బాబును కాకుంటే ఎవరిని అరెస్ట్ చేయాలని వాటాలు పంచుతాడు కాబట్టే వీరెవ్వరూ ప్రశ్నించరన్నారు. లంచాలు తీసుకుంటే తప్పేంటని చెత్తపలుకులు రాసేది ఒకరు ములాఖత్ లో మిలాఖత్ చేసుకుని పొత్తు పెట్టుకునేది ఇంకొకరంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ విషయాలన్నీ ప్రజలంతా ఆలోచన చేయాలన్నారు.వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా మహిళలకు మేలు చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి జగన్. 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తోందన్నారు. ప్రస్తుతం అందజేసే సాయంతో ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మొత్తం రూ.2,029 కోట్లు ఆర్థిక సాయం అందించామన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో మంచి కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ.536.77 కోట్ల మేర ఆర్థిక సాయాన్ని విడుదల చేశామన్నారు. పేద కాపు మహిళలకు, ముఖ్యంగా ఒంటరి మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యమన్నారు. నాలుగు లక్షల మంది కాపు నేస్తం పథకం ద్వారా లబ్ధిపొందారని.. లంచాలకు అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలను గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు సీఎం. కులం, మతం రాజకీయాలు చూడకుండా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉంటే చాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామని ఇప్పటి వరకు 2.30 లక్షల కోట్లు డీబీటీ ద్వారా అందించామన్నారు. నాన్ డీబీటీ ద్వారా కాపు వర్గానికి రూ. 16,914 కోట్ల లబ్ధి చేకూరిందని కేబినెట్‌లో కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ కాపు సామాజిక వర్గానికి ప్రధాన్యత కల్పించామని ఇది ప్రజలందరీ ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం కాపులకు ఇన్ని కార్యక్రమాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబు గతంలో 10 శాతం కూడా హామీలు నెరవేర్చలేదని చంద్రబాబు కాపులను అడుగడుగునా మోసం చేశారన్నారు. రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా కాపుల్ని చంద్రబాబు మోసం చేశారని గత ప్రభుత్వం మంజునాథ కమిషన్ పేరుతో మోసం చేసిందన్నారు. తాను మాత్రం సాధ్యమైనవే చెబుతానని చంద్రబాబులా మోసం చేయడం తెలియదన్నారు. ప్రజలంతా ఒక్కటే ఆలోచన చేయాలి ఈ బిడ్డ హయాంలో మంచి జరిగిందా లేదా చూడాలన్నారు. 'మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు అండగా నిలబడండి మీ అందరి ఆశీస్సులతో రానున్న రోజుల్లోనూ మంచి పాలన అందిస్తాం' అన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నికపై స్పీడ్ పెంచిన కేంద్రం

వరకూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చింది. ఈ సమావేశాల్లోనే ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్‌ని ప్రవేశపెడతారని తెలుస్తోంది. ఒకవేళ ఈ బిల్ పాస్ అయితే...లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి. అయితే..ఈ బిల్ పాస్ అవ్వాలంటే లోక్‌సభ సభ్యుల్లో 67% మంది మద్దతు కావాలి. అటు రాజ్యసభలోనూ 67% మంది సపోర్ట్ అవసరం. ఇక 50% ఎమ్మెల్యేల మద్దతూ కావాల్సిందే. ఎలాగైనా ఈ బిల్‌ని పాస్ చేయించాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఈ ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు ఖర్చు తగ్గుతుందని చెబుతోంది.కేంద్రం ఒకే దేశం, ఒకే ఎన్నికపై కసరత్తు చేస్తున్న క్రమంలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ సంకేతాలిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే విషయం చెప్పారు. దీనిపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ క్లారిటీ ఇచ్చారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచన ఏమీ లేదని తేల్చి చెప్పారు. అంతే కాదు. ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగే అవకాశాలు కూడా లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వ గడువు ముగిసిపోయేంత వరకూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు సేవ చేస్తారని వెల్లడించారు. ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం స్పష్టం చేశారు. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. ముందస్తు ఎన్నికలు అంటూ మీడియాలో ప్రచారం జరుగుతుండటాన్ని కొట్టి పారేశారు.

# బీఆర్ఎస్‌కు రాజీనామా..కాంగ్రెస్‌లో చేరిక

'తెలంగాణ రాష్ట్ర సమితిలో నాకు సహకరించినందుకు ధన్యవాదములు. పార్టీకి నా రాజీనామాను సమర్పిస్తున్నాను' అంటూ రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా ముఖ్య నేతలంతా పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన తుమ్మలకు ఇటీవల కేసీఆర్ హ్యాండిచ్చారు. బీఆర్ఎస్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల లిస్టులో తుమ్మల నాగేశ్వర్ రావుకు టికెట్ ఇవ్వకుండా కందాల ఉపేందర్ రెడ్డికి ఇచ్చారు. అప్పటి నుంచి అసంతృప్తితో ఉన్న తుమ్మల తన నియోజకవర్గంలోని అనుచరులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఖచ్చితంగా ఖమ్మం ప్రజల కోసం వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. మాటతప్పబోనని జిల్లా ప్రజల కోసం ఎన్నికల్లో పోటీ చేసి తీరుతానని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ స్థానం నుంచి తుమ్మల పోటీ చేసే అవకాశముందని సమాచారం. తుమ్మల గతంలో ప్రాతినిధ్యం వహించిన పాలేరు టికెట్ కోసం పొంగులేటి ఇప్పటికే దరఖాస్తు చేశారు. ఈ రెండు స్థానాల విషయంలో వీరిద్దరి మధ్య సర్దుబాటు చేసేందుకు పార్టీ ప్రయత్నిస్తోంది. సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా తుమ్మలతోపాటు రాష్ట్రంలోని పలువురు మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. వీరిని ఈ నెల 17న తుక్కుగూడ సభా వేదికగా పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించినప్ప టికీ అనివార్య కారణాల వల్ల దానిని మార్చారని తెలిసింది. శని, ఆదివారాల్లో జరిగే సీడబ్ల్యూసీ సమావేశాల విరామ సమయంలోనే వీరిని సోనియా, రాహుల్, ఖర్గే సమక్షంలో పార్టీలో చేర్చుకోవా లని నిర్ణయించినట్టు తెలుస్తోంది. తుమ్మల నాగేశ్వర్ రావు 1985,1994,1999,2009, టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014,లో బీఆర్ఎస్ లో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత ఓడిపోవడంతో పార్టీలో పక్కన పెట్టారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ లో చేరిపోయారు.

# హైదరాబాద్‌లో కాంగ్రెస్ సీడబ్ల్యూసీ మీటింగ్

రమేష్, పవన్ ఖేడా మీడియాకు వివరించారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు అనేది రాజ్యాంగం, సమాఖ్య నిర్మాణంపై దాడేనని చిదంబరం అన్నారు. జమిలి ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలకు కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరమన్నారు చిదంబరం. చట్టసభల్లో ఈ రాజ్యాంగ సవరణలను ఆమోదించేంత బలం బీజేపీకి లేదని ఆ పార్టీకి తెలుసన్నారు. అయినప్పటికీ దేశ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు తప్పుడు కథనాలను సృష్టించేందుకు దీన్ని ముందుకు తెస్తోందని చిదంబరం విమర్శించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో దేశ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు తెలిపారు.రాజకీయ పరిస్థితులు, ఆర్థిక సంక్షోభాలు, దేశానికి పెను సవాళ్లు విసురుతున్న భద్రతాపరమైన సమస్యలపై చర్చించినట్లు చిదంబరం తెలిపారు. అయితే, సనాతన ధర్మం అంశంపై ఎలాంటి చర్చా జరగలేదన్నారు. ఈ అంశంపై ఎలాంటి వివాదాల జోలికి వెళ్లేందుకు సిద్ధంగా లేమని ఖర్గే ఇప్పటికే చెప్పామన్నారు. రాహుల్ గాంధీ రెండో విడత భారత్ జోడో యాత్ర అంశంపై పరిశీలనలో ఉందన్నారు. ప్రతిపక్ష రాష్ట్రాలకు సాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు చిదంబరం. జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను సందర్శించేందుకు ప్రధాని మోడీకి సమయం లేనట్లు కనిపిస్తోందని చిదంబరం ఎద్దేవా చేశారు. చైనాతో సరిహద్దు వివాదంపైనా స్పందించడం లేదన్నారు.

### మూడు అంశాలపై తీర్మానాలు

సీడబ్ల్యూసీ సమావేశంలో మూడు తీర్మానాలు చేసినట్లు జైరాం రమేష్ తెలిపారు. ఈ తీర్మానాలు సంతాపానికి సంబంధించినవేనని చెప్పారు. ఇటీవల కన్నుమూసిన మాజీ సీఎం ఊమెన్ చాందీతోపాటు మణిపూర్ హింసాకాండ, హిమాచల్‌ప్రదేశ్ విపత్తులో మృతి చెందిన పౌరులకు సంతాపం ప్రకటించినట్లు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు, వరదలతో సంభవించిన విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశామన్నారు. కాగా, హైదరాబాద్ వేదికగా జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో భాగంగా ఖర్గే ప్రారంభోపన్యాసం చేశారు. అణగారిన వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి, ఆహార భద్రతను పదిలపరిచేందుకు కుల గణనతోపాటు జనాభా లెక్కల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మల్లిఖార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలందరూ హాజరయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇతర నేతలకు రాష్ట్ర నాయకత్వం స్వాగతం పలికింది. కర్ణాటక సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భగేల్, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, పార్టీ సీనియర్ నేతలు వీరప్ప మొయిలీ, కేసీ వేణుగోపాల్ తదితరులు సమావేశాల్లో పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా..

రోజు హైటెక్ సిటీ వద్ద నిరసన ప్రదర్శన చేయాలనుకున్నారు కానీ పోలీసులు కట్టడి చేశారు. పలువుర్ని అరెస్ట్ చేశారు. శనివారం కార్యాలయాలకు సెలవులు కావడంతో ఓఆర్ఆర్‌పై నిరసన చేయాలనుకున్నారు. కానీ పోలీసులు మాత్రం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్న కారణంతో ర్యాలీ కోసం ఎవరినీ అనుమతించలేదు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా రాష్ట్రంలో టీడీపీ శ్రేణులు ఆందోళన కొనసాగుతోంది. విజయవాడ నగరంలో చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ముందు చూపు, దూర దృష్టి తో ఉమ్మడి ఏపిని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా అర్ధరాత్రి చంద్రబాబును ఇబ్బంది పెట్టారని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కు మద్ధతుగా ఏపితో పాటు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు లో నిరసనలు జరుగుతున్నాయి. 'ఐటీ అంటే ఏమిటో అర్థం చెప్పిన నేత చంద్రబాబు.. ఆయన మార్గనిర్దేశంతోనే ఇక్కడివరకు రాగలిగాం. ప్రజాస్వామ్య విలువలు మచ్చుకైనా కనిపించని ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ దార్శనికుడు, అభివృద్ధిని కాంక్షించే నేతను అక్రమంగా అరెస్టు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. ఆయన్ని విడుదల చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని ర్యాలీలో పాల్గొన్న వరు చెబుతున్నారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి' అంటూ వారు నినాదాలు చేశారు.

# అమిత్ షాతో పీవీ సింధు భేటీ

ఆట పట్ల ఆమె నిబద్ధత, చేసిన కృషి, అంకితభావం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ ట్వీట్ చేశారు.

అమిత్ షాకు పుష్పగుచ్ఛం అందించారు సింధు. కెరీర్ లో మరింత విజయవంతం అవ్వాలంటూ అమిత్ షా సింధుకు ఆశీస్సులు అందించారు. ఈ భేటీలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి, సింధు తండ్రి వెంకటరమణ కూడా పాల్గొన్నారు.

# జగన్ నువ్వెంత.?నీ బతుకెంత.?

మంగళగిరి (ప్రశ్న న్యూస్) వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఘాటు విమర్శలు చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'జగన్.. నువ్వేమైనా దిగొచ్చావా? నువ్వెంత? నీ బతుకెంత? నీ స్థాయి ఎంత? సీఎం పదవి ఉందని ఓ ఫీలై పోవద్దు. ప్రజలకు కోపం వస్తే కొట్టి చంపేస్తారు' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో సారి వైసీపీ, జగన్ గెలిస్తే ఏపీ ప్రజలు భరించగలరా అంటూ ప్రశ్నించారు. తాను టీడీపీతో పొత్తు కోసం తహతహలాడలేదన్నారు. టీడీపీతో పొత్తు ఆమోదించినందుకు జనసేన కార్యకర్తలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

### జగన్ మానసిక రోగి

సీఎం జగన్ కు అదో రకమైన మానసిక సమస్య ఉందని, దాన్ని పిచ్చి అంటారని పవన్ వ్యాఖ్యానించారు. ఈ విషయంపై కేంద్రంలో మాట్లాడతా అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎయిమ్స్ నుంచి మెడికల్ టీమ్ ను ఏపీకి పంపించి జగన్‌ను చెక్ చేయాలని కేంద్రాన్ని కోరతానని చెప్పారు. ఏదైనా ప్రశ్న అడిగితే, చేతిలో పేపర్ లేకపోతే సరిగ్గా సమాధానం చెప్పలేని వ్యక్తి జగన్ అని, మానసిక పరిస్థితి సరిగ్గా లేని అలాంటి వ్యక్తులు పరిపాలన చేయడానికి అనర్హులు అవుతారని భారత రాజ్యాంగంలోనే పేర్కొన్నారంటూ పవన్ సంచలనానికి తెరతీశారు. ఏపీని ఇలా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి చేతిలో పెట్టడం కరెక్ట్ కాదన్నారు.

### చనిపోవడానికి సిద్ధపడే పార్టీ

చనిపోవడానికి సిద్ధమై పార్టీ పెట్టినట్లు పవన్ అన్నారు. 2014లో పార్టీ పెట్టినప్పుడు తన పక్కన ఎవరూ లేరని, తాను ఒక్కడినే ఉన్నా అన్నారు. మరణానికి సిద్ధపడే ఆ రోజు పార్టీ పెట్టానని, ఈ రోజు సత్యాన్ని ఆవిష్కరింపజేస్తున్నా అని అన్నారు. ఈ పోరాటంలో తనను పంచేసినా పర్లేదని, చైతన్యం లేకుండా పిరికితనంతో ఉన్న తెలుగుజాతిని మేల్కొలపడానికి తెగిస్తానని అన్నారు. 40 ఏళ్ల అనుభవమున్న ఓ పార్టీ కూడా ఒడుదొడుకులు ఎదుర్కొంటోందని, సమస్యల మధ్య పార్టీని నడుపుతున్నానంటే అది రాజ్యాంగం ఇచ్చిన బలమేనని చెప్పారు.

### ఐపీఎస్ అధికారులు సిగ్గుపడాలి

మన దేశం అన్ని ధర్మాలను స్వీకరించిందని, రాజకీయం అంటే వ్యాపారం అనుకునే వారి కోసమే ఇదంతా చెబుతున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. వైసీపీ నేతలకు కనువిప్పు కలిగించేందుకే రాజ్యాంగ ప్రతి తెచ్చానని పార్టీనేతలకు వివరించారు. అధికారంలోకి వస్తే ఇష్టం వచ్చినట్టు చేయొచ్చని కొందరి భావిస్తున్నారని, చేసే పని సరైందే అని ఐపీఎస్ అధికారులకు అనిపిస్తుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న కొందరు అధికారులు సిగ్గు పడాలని అన్నారు. ఎన్ని తిట్టినా భరించామని, పదవి, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, సొంత రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారని పవన్ ధ్వజమెత్తారు.

### అది నా బాధ్యత

రాష్ట్రంలో ఉన్న తాజా పరిస్థితల గురించి వివరించేందుకు ఢిల్లీ వెళ్తానన్నారు. టీడీపీతో పొత్తు అంశాన్ని అమిత్ షా, జేపీ నడ్డాకు వివరిస్తానని, పొత్తు ఎందుకు ప్రకటించాల్సి వచ్చిందో తెలియజేస్తానని పవన్ అన్నారు. రాష్ట్రంలో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయని, వాటిని వారి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎన్డీఏ కూటమిలో తాము ఉన్నామని, పొత్తు అంశాన్ని వారికి వివరించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఇండియా భారత్ పేర్ల మార్పుపై దేశమంతా చర్చించుకుంటున్నారని, ఇండియా దట్ ఈజ్ భారత్ అని రాజ్యాంగం మొదటి పేజీలోనే ఉందన్నారు. బ్రిటీష్ వారికి భారత్ అని నోరు తిరగక ఇండియా అని ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

### పరిస్థితుల దృష్ట్యా సనాతన ధర్మం మారుతుంది

తాను ఎప్పుడు భారతీయుడిగానే మాట్లాడుతానని, 389 మంది మేధోమథనం చేయడం వల్ల మన రాజ్యాంగం వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని ప్రజలంతా గుర్తుంచుకోవాలని, సనాతన ధర్మం, తనను తాను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తోందని పవన్ అన్నారు. కాలం, అవసరాలు, పరిస్థితుల మేరకు సనాతన ధర్మం మారుతుందని, ద్వేషం, దోపిడీ కొంతకాలమే ఉంటాయని అన్నారు. ద్వేషంతో కూడిన వాదనలు కచ్చితంగా కనుమరుగవుతాయని, మార్పును అంగీకరించి, ధర్మాన్ని పాటించి ప్రేమతో ముందుకొచ్చే వ్యక్తులే సమాజానికి దిశా నిర్దేశం చేయగలుగుతారని అభిప్రాయపడ్డారు. అందరినీ కలుపుకొనిపోవడం వల్లే దేశంలో ఏకత్వం నిలబడింది.

# చంచల్ గూడలో నీ ములాఖత్ లు మర్చిపోయావా జగన్?

నీ ములాఖత్ లు మరిచిపోయినట్టున్నావు అంటూ ఎద్దేవా చేశారు. "ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే" అని ఉర్దూలో ఒక సామెత ఉంది. ఒక మహా ముదురు దొంగ మంచి పోలీసును దొంగ దొంగ అంటూ తరిమాడన్నది దాని అర్థం. గజదొంగ జగన్ తీరు చూస్తే అలాగే ఉంది. 2019 ఎన్నికల్లో మా టీడీపీని ఓడించడానికి తెరవెనుక అయిన మిలాఖత్‌లు నీకు గుర్తులేకపోవచ్చు.అవినీతిపరుడైనవాడు నీతిమంతులకి అవినీతిని అంటకట్టడం ఒక మానసిక రుగ్మత. దీనినే మెగాలోమానియా డిసార్డర్ అంటారు. బాబుగారిని అరెస్టు చేయించేందుకు లండన్‌లో దాక్కున్న పదిరోజులలో నీ ఈ మానసిక రుగ్మతకి వైద్యం చేయించుకోవాల్సింది గజదొంగ జగన్! అవినీతి కి బ్రాండ్ అంబాసిడర్ అయిన నువ్వా నీతి కబుర్లు చెప్పేది.? సొంత బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసిన నువ్వు వెన్నుపోటు అనే పదం ఉచ్చరించడానికే అనర్హుడివి. చట్టం అందరికీ సమానమే అయితే నువ్వు చేసిన దొంగతనాలు, దోపిడీలపై కోర్టుల విచారణకి పదేళ్లుగా ఎందుకు హాజరు కావడంలేదో ప్రజలకి చెప్పాలి. 45 ఏళ్లుగా నిబద్ధతతో రాజకీయాలు చేస్తున్న చంద్రబాబును జైలులో బంధించాననుకుంటున్నావు. నీ బాబే, మా బాబుని ఏం చేయలేకపోయాడు. 38 కేసుల్లో నిందితుడివి నువ్వెంత.? అవినీతిపై ఆధారాలుంటే కోర్టులో కౌంటర్ వేయలేదేం గజదొంగ జగన్! రూపాయి అవినీతి జరగలేదని మేము అన్ని ఆధారాలు ఇచ్చాం. రూపాయి అవినీతి జరిగిందని చూపించే ఒక్క ఆధారమైనా నీ దగ్గర ఉందా? సొంత బాబాయ్‌ని చంపేశావు, తల్లిని తరిమేశావు, చెల్లిని బెదిరించావు ప్రజల సొమ్ము అడ్డంగా దోచేశావు. సొంత ఇంట్లో వాళ్లకి బిడ్డ కాలేని గజదొంగ జగన్ జనం ధన, మాన ప్రాణాలు తీస్తూ ఊరందరికీ బిడ్డ ఎలా అవుతాడో?" అంటూ నిప్పులు చెరిగారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి బుగ్గన సమీక్ష

**కర్నూలు** సెప్టెంబర్ 19వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష నిర్వహించారు. 77 చెరువులకు కృష్ణా జలాలు అందించే 'హంద్రీనీవా' సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం వచ్చే మంగళవారం సీఎం చేతుల మీదుగా ప్రారంభం కానుంది. కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో సమావేశమై పోలీస్ గెస్ట్ హౌస్ లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్షించారు. తరువాత పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామం , ఆలంకొండ వద్ద హంద్రీనీవా కాలువపై నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా కాలువ నీటిని విడుదల చేసే పంపింగ్ స్టేషన్ ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. డోన్ నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్లనూ పరిశీలించారు. కర్నూలు జిల్లాలో 80వేల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందించనున్నట్లు వెల్లడించారు.

# విజృంభిస్తున్న దోమకాటు వ్యాధులు

**- జ్వరాలతో జనం విలవిల - భయపెడుతున్న డెంగ్యూ, మలేరియా**

**- పెరుగుతున్న దోమకాటు బాధితులు - ప్రభుత్వఆసుపత్రులకు పరుగులు**

**పత్తికొండ** వైరల్ జ్వరాలతో రోజురోజుకూ ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమలు పెరిగిపోయి మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలతో పత్తికొండ మండల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పంచాయతీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో అంతంత మాత్రంగానే పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దీంతో దోమలు, ఈగల సంతతి పెరిగిపోయి వ్యాధులు మొదలవుతున్నాయి. ఈ వ్యాధుల వల్ల పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలా రోగులు కిటకిటలాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో పేరుకపోయిన చెత్తను, పిచ్చి మొక్కలు, నీటి నిల్వలపై దృష్టి సారించకపోవడంతో పత్తికొండ లో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. జనంలో డెంగ్యూ భయంపలు చోట్ల రహదారులు కోతకు గురై గుంతలు ఏర్పడి నీరు నిలవడంతో దోమలు వృద్ధి చెంది పగలు రాత్రి అనే తేడా లేకుండా కుడుతు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎక్కువగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల వల్ల భయానక పరిస్థితులు ఏర్పడుతు. న్నాయి. ఏ చిన్న జ్వరం వచ్చిన డెంగ్యూ కేసులే అనుకుం టున్న జనం అప్పుచేసి మరి చికిత్సను పొందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డెంగ్యూ మలేరియా పై అవగాహన సదస్సులు పెట్టి ప్రజలకు తెలియజేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు,

# అమ్మ సాంగ్ రిలీజ్



'సమ్మోహనం' సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకున్న సుధీర్.. ఈ క్రేజ్‌ను కాపాడుకోవడానికి ప్రతీ సినిమాకు తన బెస్ట్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. కెరీర్ బిగెనింగ్ నుంచి కథా బలమున్న సినిమాలు చేస్తున్న కమర్షియల్ హీరో స్టేటస్ మాత్రం దక్కించుకోలేకపోతున్నాడు సుధీర్ బాబు. కెరీర్ బిగెనింగ్ నుండి వినూత్న సినిమాలు చేస్తున్నా ఎందుకో సుధీర్‌కు రావాల్సిన గుర్తింపు రావడం లేదు. 'సమ్మోహనం' సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకున్న సుధీర్.. ఈ క్రేజ్‌ను కాపాడుకోవడానికి ప్రతీ సినిమాకు తన బెస్ట్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ టైమ్ బాలేకో, అదృష్టం లేకో సుధీర్ సినిమాలు వరుసగా ఫ్లాపుల బాట పడుతున్నాయి. ఈ ఏడాది రిలీజైన హంట్ సుధీర్ కెరీర్‌లో అతిపెద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ప్రస్తుతం ఆయన ఆశలన్నీ మామా మశ్చీంద్రా సినిమాపైనే ఉన్నాయి. అక్టోబర్ 6న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లు ప్రకటిస్తూ జనాల్లో మంచి క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నారు. ఆ మధ్య రిలీజైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి అడిగా అడిగా అంటూ సాగే అమ్మ పాటను రిలీజ్ చేశారు. చైతన్య భరద్వాజ్ స్వర పరిచిన ఈ పాటను శ్రీనివాసన్ ఆలపించాడు. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సుధీర్ బాబుకు జోడీగా ఈషా రెబ్బా, మృనాళిని రవి నటిస్తున్నారు. శ్రీవెంకటేశ్వరా సినిమాస్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు.

## షారూఖ్ డ్యాన్స్ చేయటంతో
# ఆడియన్స్ థ్రిల్



అట్లీ దర్శకత్వంలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ నటించిన తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జవాన్' ఈ చిత్రం విడుదలైన వారం రోజుల్లోనే వరల్డ్ వైడ్‌గా రూ.695 కోట్లు కొల్లగొట్టింది. ఈ వారం నార్త్‌లో చెప్పుకోదగ్గ రేంజ్‌లో సినిమాలేవి రిలీజ్ కాకపోవడం బాగా కలిసొచ్చింది. ఇదే జోరు కొనసాగితే వచ్చే వారంలోపు వెయ్యి కోట్ల మార్క్ అందుకునే చాన్స్ ఉంది. అదే జరిగితే తొలిసారి రెండు వెయ్యి కోట్ల సినిమాలు ఉన్న తొలి ఇండియన్ హీరోగా షారుఖ్ చరిత్ర సృష్టించిన వాడవుతాడు. ఇదిలా ఉండగా ముంబయిలో 'జవాన్' సక్సెస్ వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. ఈ ఈవెంట్‌లో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ తన లైవ్ పర్ఫార్మెన్స్‌తో మరోసారి అదరగొట్టారు. 'జవాన్' సక్సెస్ ఈవెంట్‌లో భాగంగా 'చలేయా' పాట పాడిన అనిరుధ్ షారూఖ్ ఖాన్, దీపికలను చేయి పట్టుకొని స్టేజీపైకి తీసుకెళ్లారు. అనంతరం 'చలేయా' పాటకు అనిరుధ్‌తో కలిసి షారూఖ్ ఖాన్, దీపిక స్టెప్‌లు వేశారు. దీంతో ప్రేక్షకుల కేకలు, విజిల్లతో ఈవెంట్ దద్దరిల్లిపోయింది. షారూఖ్ డ్యాన్స్ చేయటంతో ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. ఇక ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది.



## చేతనైన సాయం
# అందిస్తా
### - విజయ్ దేవరకొండ

ఖుషి' సినిమాకు ఘన విజయం అందించిన అభిమానులతో తన సంతోషాన్ని పంచుకున్నారు హీరో విజయ్ దేవరకొండ. ఎంపిక చేసిన వంద లక్కీ ఫ్యామిలీ?సకు లక్ష రూపాయల చొప్పున ఆయన చెక్కులు అందించారు. ఆ చెక్కులు అందుకున్న కుటుంబాల సభ్యులు ఉద్వేగానికి లోనై విజయ్‌ను హగ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 'నాకు ఇంత ప్రేమ పంచుతున్న మీ కోసం ఎన్నో మంచి పనులు చేయాలని ఉంది. ఎందుకంటే నేను కూడా ఒకప్పుడు ఇలా ఎవరైనా మనకు హెల్ప్ చేస్తే బాగుండునని అనుకున్నవాడినే. కానీ ఎవరినీ అడగడానికి ఇష్టం ఉండేది కాదు. అవన్నీ దాటుకుని ఒక ఫ్యామిలీగా ఈ స్థాయికి చేరుకున్నా.

ఇవాళ మీకు సాయం చేయగలుగుతున్నా. ఈ లక్ష రూపాయలు అందిన తర్వాత కొంచెం సంతోషం కలిగి ఒత్తిడి తగ్గి బలాన్ని ఇచ్చి మీకు ఆనందం కలిగిస్తే అదే నాకు సంతృప్తి. ఈ చిన్న సాయం మీకు ఉపయోగపడితే అదే నాకు హ్యాపీ. మీతో నా ప్రేమను షేర్ చేసుకుంటున్నాను. నాకు థాంక్స్ చెప్పకండా. ఈ ప్రోగ్రామ్ అనౌన్స్ చేయగానే 50 వేల అప్లికేషన్స్ వచ్చాయి. కానీ వంద మందికి మాత్రమే సాయం చేయగలుగుతున్నాం. ప్రతి ఏడాది మరికొందరికి ఇలా హెల్ప్ చేస్తా. నేను స్ట్రాంగ్‌గా ఉన్నంతవరకూ, సినిమాలు చేస్తున్నంత కాలం మీకు సపోర్ట్ చేస్తూనే ఉంటా' అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్, రవిశంకర్, దర్శకుడు శివ నిర్వాణ కూడా పాల్గొన్నారు.

## రక్షిత్‌శెట్టి ఫ్యాన్స్‌కు
# గుడ్‌న్యూస్



కన్నడ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు రక్షిత్ శెట్టి కిరిక్ పార్టీ అతడే శ్రీమన్నారాయణ , చార్లీ 777, గోధి బన్న సాధారణ మైకట్టు వంటి చిత్రాలతో పాన్ ఇండియా లెవల్లో రక్షిత్ మంచి పేరు తెచ్చుకున్నాడు. ఇక రక్షిత్ శెట్టి తాజాగా నటించిన చిత్రం 'సప్త సాగరే దాచే ఎల్లో (సైడ్ ఏ) రుక్మిణి కథానాయికగా నటిచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 01న కన్నడలో విడుదలై మంచి విజయం సాధించింది. అయితే ఈ సినిమాకు యూత్ ఎగబడిపోతున్నారు. చాలా రోజుల తర్వాత ఓ హార్ట్ హిట్టింగ్ సినిమా చూశామని, గుండెల్ని పిండేసే సినిమా ఇదని వీడియో బైట్‌లు ఇచ్చేస్తున్నారు. దాంతో అంతలా సినిమాలో ఏముందా అని తెలుగు ప్రేక్షకులు తీవ్ర ఎగ్జైట్‌మెంట్‌కు గురయ్యారు. ఈ క్రమంలో రక్షిత్ శెట్టిని ట్యాగ్ చేస్తూ తెలుగులో ఈ సినిమా డబ్బింగ్ చేయండంటూ కోరారు. రక్షిత్ సైతం ఆల్రెడీ అదే పనిలో ఉన్నా.. త్వరలో మంచి డేట్‌తో మీ ముందుకు వస్తా అంటూ తెలిపాడు. దాంతో సినీ లవర్స్ ఎప్పుడెప్పుడు తెలుగులో రిలీజవుతుందా అని తెగ వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ సినిమాను సెప్టెంబర్ 22న రిలీజ్ చేస్తున్నట్లు ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. సప్త సాగారాలు దాటి (సైడ్ ఏ) అనే టైటిల్‌తో ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఈ సినిమా నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. సప్త సాగారాలు దాటి (సైడ్ ఏ) టీజర్‌ను ఈరోజు సాయంత్రం 6 గంటలకు

## రియల్ స్టార్ ఉపేంద్ర విడుదల చేసిన ప్రియాంక ఉపేంద్ర 50వ చిత్రం 'డిటెక్టివ్ తీక్షణ' ట్రైలర్

యాక్షన్ క్వీన్ డా॥ ప్రియాంక ఉపేంద్ర 50వ చిత్రం, 'డిటెక్టివ్ తీక్షణ' ట్రైలర్, బెంగళూరు లోని ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆడిటోరియం లో గ్రాండ్ ఈవెంట్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లహరివేలు మాట్లాడుతూ ఉపేంద్ర తొలినాళ్లలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకున్నారు, చిత్రం మంచి విజయాన్ని సాధించాలని టీమ్ కి బెస్ట్ విషెస్ తెలిపారు. నిర్మాతలు గుత్తా ముని ప్రసన్న, ముని వెంకట చరణ్, పురుషోత్తం.బి.కోయురు తమ ఆనందాన్ని పంచుకున్నారు. రియల్ స్టార్ ఉపేంద్ర 'డిటెక్టివ్ తీక్షణ' ట్రైలర్ ను పలు భాషల్లో విడుదల చేశారు.భయంకరమైన హత్యల నేపథ్యంలో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఈ హత్యలు ఎవరు, ఎందుకు చేస్తున్నారు అనే ఆసక్తిని రేకెత్తించడంతోపాటు, హత్యకి గురైన వారి కుటుంబ సభ్యుల మనోవేదనను కూడా ఎంతో హృద్యంగా ఆవిష్కరించారు. కోర్టులు కూడా ఈ హత్యలకు అడ్డుకట్ట వేయలేకపోతాయి. అటువంటి పరిస్థితుల్లో డిటెక్టివ్ తీక్షణగా ప్రియాంక ఉపేంద్ర ఈ కేసును సాల్వ్ చేయడానికి ఎంట్రీ ఇస్తుంది. ట్రైలర్ ఆద్యంతం హైటెక్నికల్ వాల్యూస్ తో ,రిచ్ ఫోటోగ్రఫీ, టెర్రిఫిక్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ తో ఆకట్టుకునేలా సాగింది. యాక్షన్ సన్నివేశాలలో కూడా ప్రియాంక ఉపేంద్ర తన స్టంట్స్ తో మెప్పించారు. ఈ ట్రైలర్ చిత్రం మీద అంచనాలను మరింతగా పెంచింది.దర్శకుడు త్రివిక్రమ్ రఘు మాట్లాడుతూ, "ప్రియాంక మేడం నా టాలెంట్ ని గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్. ఈ చిత్రం ప్రారంభించినప్పటి నుంచి ఆవిడ అందించిన సహాయ సహకారాలు మర్చిపోలేనివి. నా ఐడియాస్ కు తెరమీద ప్రాణం పోయడానికి ఆర్టిస్టులు మరియు టెక్నీషియన్స్ ఎంతో కష్టపడ్డారు. మరో రెండు నెలల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం"రియల్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ, "ప్రతి మహిళలోనూ ఒక డిటెక్టివ్ ఉంటారు ప్రత్యేకంగా నా ఇంట్లో మరీ ఎక్కువ. ప్రతి భర్తకు తన భార్య డిటెక్టివే. డిటెక్టివ్ పాత్రలను సరిగ్గా మలిచినప్పుడు అవి తెరమీద అద్భుతంగా వస్తాయి. ట్రైలర్ లో మ్యూజిక్ రోమంచితంగా ఉంది. ప్రియాంక 50 చిత్రాలు పూర్తి చేశారు. నేను ఇంకా 46వ చిత్రం దగ్గరే ఉన్నాను. మా వందో చిత్రానికి మేమిద్దరం కలిసి పని చేస్తామని ఆశిస్తున్నాను. 'డిటెక్టివ్ తీక్షణ' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మీ అందరి కష్టానికి తగ్గ ప్రతిఫలం ఖచ్చితంగా ఈ చిత్రం మీకు అందిస్తుంది."నిర్మాతలు గుత్తా ముని ప్రసన్న, ముని వెంకట చరణ్ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. ఎంతోకాలంగా తమకు ఎంతో సపోర్ట్ చేస్తున్న ప్రియాంక ఉపేంద్ర కు కూడా థాంక్స్ చెప్పారు.ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, "నేను 50 చిత్రాలు నటించానని తలుచుకున్నప్పుడు అవి 50 సెకండ్లు మాదిరిగా అనిపిస్తాయి. దీనికి కారణం ఆయా చిత్రాల్లో నన్ను ఎంచుకున్న దర్శక నిర్మాతలే. నేను ఎవరు ఏం చెప్పినా వినడానికి సిద్ధంగా ఉంటాను. 'డిటెక్టివ్ తీక్షణ' కోసం అందరు ఆర్టిస్టులు, టెక్నీషియన్లు ఎంతో కష్టపడి పని చేశారు. రాత్రి రెండు గంటల సమయంలో కూడా సెట్ లో అందరూ ఎంతో ఉల్లాసంగా ఉండేవారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్



ఫిజికల్ గా స్ట్రాంగ్ గా లేకపోయినప్పటికీ మెంటల్ గా మాత్రం ఎంతో షార్ప్, బ్రిలియంట్ దర్శకుడు త్రివిక్రమ్ రఘుకు ఎంతో గొప్ప భవిష్యత్తు ఉంది."చిత్రంలో కీలక పాత్ర పోషించిన విజయ సూర్య తో పాటు ఇతర ముఖ్యపాత్రలో కనిపించిన సిడ్లింగు శ్రీధర్, శశిధర్ మరియు ఆర్ డైరెక్టర్ నవీన్ కుమార్ తమ అనుభవాలను పంచుకున్నారు. వీరితో పాటు కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ బిఎ.ఎంఎ. హరీష్ మరియు టాలీవుడ్ పి ఆర్ ఓ బిఏ రాజు'బ టీం (శివకుమార్ బి) కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ చిత్రానికి సంగీతాన్ని పి రోహిత్ అందించారు. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కిన 'డిటెక్టివ్ తీక్షణ' ను కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళం, బెంగాలీ, ఒరియా, వంటి ఏడు భాషల్లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## హృతిక్ శౌర్య, రవి, ఫ్లిక్ నైన్ స్టూడియోస్
# 'ఓటు' పవర్ ఫుల్ ట్రైలర్ విడుదల



హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'ఓటు'. 'చాలా విలువైనది' అనేది ట్యాగ్ లైన్. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మాణంలో రవి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో తన్వీ నేగి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్, టీజర్, సిరిమల్లె పువ్వా రీమిక్స్ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా మేకర్స్ ఓటు ట్రైలర్ ని విడుదల చేశారు. 'విద్య వైద్యం వాక్ స్వాతంత్ర్యం ఎలాగైతే మన ప్రాధమిక హక్కులో, మన సమస్యల కోసం పోరాడటం, వాటిని ప్రశ్నించడం కూడా మన ప్రాధమిక హక్కే" అనే వాయిస్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా వుంది. ట్రైలర్ లో సోషల్ ఎలిమెంట్స్ తో పాటు లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా వున్నాయి.'ఎప్పుడైతే మనం మన ఓటుని అమ్ముకుంటున్నామో ప్రశ్నించే హక్కుని కోల్పోతున్నాం."పది రోజుల ముందు మందు పోసేవాడికి ప్రచారం చేస్తారు. చివరి గ్లాసు పోసేవాడికి ఓటు వేస్తారు"ఒక్కసారి డబ్బు తీసుకోకుండా ఓటు వేసి చూడండి. అప్పుడు మీకే తెలుస్తుంది రాజు ఎవడో సేవకుడు ఎవరో" అనే డైలాగ్స్ అలోచింపచేసేలా వున్నాయి.ట్రైలర్ లో హృతిక్ శౌర్య ఇంటెన్స్ రోల్ లో మంచి పెర్ ఫార్మెన్స్ కనబరిచారు. గోపరాజు రమణ కీలక పాత్రలో కనిపించారు. నేపధ్య సంగీతం, కెమరాపనితనం ఆకట్టుకునాయి. ట్రైలర్ బలమైన కంటెంట్ తో సినిమాపై క్యురియాసిటీని పెంచింది.ఫ్లిక్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అగస్త్య సంగీతం అందిస్తున్నారు. ఎస్ రాజశేఖర్ డీవోపీ గా పని చేస్తున్న ఈ చిత్రానికి ప్రసాద్ ఎడిటర్. మోహన్ తాళ్లూరి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యుసర్.తారాగణం: హృతిక్ శౌర్య, తన్వినేగి

# తెలంగాణలో ప్రతిపక్ష నేతలు డమ్మీయేన.?

- రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్షాల రూట్ ఎటు.?
- కెసిఆర్ ని ప్రశ్నించే దమ్ము ప్రతిపక్షాలకు లేదా.?
- అధికార పార్టీని ప్రశ్నించే దమ్ము ధైర్యం ప్రతిపక్ష నేతలకు లేక పాయే
- బీఆర్ఎస్ నాయకులకు ప్రతిపక్ష నేతలు దాసోహమా.?
- 119 నియోజకవర్గాలలో ఇదే పరిస్థితి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ప్రక్షాళన నిలబడే నాయకుడే లేడు
- ప్రజల సమస్యలపై అవినీతి అక్రమాలపై ప్రశ్నించలేని ప్రతిపక్షాలు ఎందుకు.?
- వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను చూసైనా నేర్చుకోరా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక ప్రతిపక్ష నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దాసోహం అయిపోయారా.? పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులుగా ఉండి బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక అభ్యర్థులను కూడా ప్రకటించకుండా ఉన్నారంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా టిఆర్ఎస్ పార్టీ ఎదుగుతుందని ఇలా ఉంటే ప్రతిపక్ష పార్టీలన్నీ తోక ముడుచుకొని ఇంట్లోనే కూర్చోవాల్సిన పరిస్థితి వస్తుంది అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా అడపాదడప ప్రతిపక్షాల మేమున్నామని ఏదో కార్యక్రమాలు చేసుకుంటూ వెళు న్నారు తప్ప పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కనుమరుగు చేసే తిరుగులేని శక్తిగా మారుదామని ప్రతిపక్ష నేతలు అసలు భావించడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసోహం అంటున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతం అవుతుంది అనడానికి ప్రతిపక్ష నాయకులు ఉండి డమ్మీలుగా మారడమే కారణమా అని ప్రజలంటున్నారు. వైయస్సార్ పార్టీ అధినేత షర్మిల కేసీఆర్ ను విమర్శించినట్టు కాంగ్రెస్, బిజెపి ప్రతిపక్ష నాయకులు విమర్శించడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం ప్రతిపక్ష నాయకులకు ప్రశ్నలు కురిపించడంలో దిట్టగా ఉన్న కోదండరాం ఇప్పుడు మాత్రం మౌనంగా ఉండడానికి గల కారణం ఏమిటి.? కెసిఆర్ ని ఎదిరించే దమ్ము ఈ రాష్ట్రంలో ఏ నాయకుడికి లేదా.? రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల కంటే ముందుగానే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల శంఖారావం మోగించిన కేసీఆర్ ప్రతిపక్ష నాయకులు ఇప్పటివరకు అభ్యర్థుల్ని ప్రకటించకపోవడం చూస్తుంటే రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులకు అభ్యర్థులు కరువవుతాన్నారని అనుకుంటున్నారు. ప్రతిపక్ష నాయకులు రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత ఉన్న బలమైన ప్రతిపక్షాము లేనందుకే బీఆర్ఎస్ పార్టీని ఎదురుకోలేకపోతున్నారా.? కేంద్ర ప్రభుత్వం జెమిలి ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ బిజెపి నాయకులకు అభ్యర్థులు ఉంటారా.? బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక వెలుగు వెలిగిన ఈటెల రాజేందర్ తన నచ్చిన పదవిని చేపట్టాక మౌనంగా ఉండడానికి గల కారణం ఏమిటి.? కెసిఆర్ ని ఎదిరించలేక ఈటెల రాజేందర్ మౌనంగా ఉన్నారా.? కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నుంచి బడానేతల్ని బిజెపి పార్టీలో చేర్పిస్తానని అదిష్టానానికి మాట ఇచ్చి ఇప్పటివరకు చెప్పుకోదగ్గ బడా నాయకుడిని ఈటెల రాజేందర్ పార్టీలో చేర్పించకపోవడం చూస్తుంటే బిజెపి పార్టీని నాశనం పట్టించడానికి వచ్చాడా.? అని బిజెపి నాయకులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. బిజెపి పార్టీలో అంతర్గత కుమ్ములాటలు రోజురోజుకు ఎక్కువ అవడంతో కిందిస్థాయి నేతలు తలలు పట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కృష్ణ యాదవ్ ను ఈటల రాజేందర్ పార్టీలో చేర్చుకుంటానని చెప్పి తీరా సమయానికి కిషన్ రెడ్డి నాకు ఈ విషయం తెలవదని పార్టీ ఆఫీస్ నుంచి వెళ్లిపోవడం చూస్తుంటే బిజెపి పార్టీ నాయకులకు సమన్వయం ఎలా ఉందో అర్థమవుతుందని చీకోటి ప్రవీణ్ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరడానికి అంగుహార్భాటంతో బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వచ్చాక కిషన్ రెడ్డి అక్కడ నుంచి వెళ్లిపోయాడు అంటే ఈటెల రాజేందర్ కిషన్ రెడ్డికి మధ్య సమన్వయం లేకపోవడం ఇందుకు కారణమా.? మూడు నాలుగు నెలలలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బిజెపి పార్టీలో ఐక్యమత్యంగా ఉండే నాయకులు ఎవరికి వారుగా ఉండడం బీఆర్ఎస్ పార్టీ పన్నిన పన్నాగమా.? ఈటెల రాజేందర్ ని కావాలని బిజెపి పార్టీలో పంపించి బిజెపి పార్టీలో నాయకులను ఐక్యమత్యం లేకుండా చేస్తున్నారని ఈటెల రాజేందర్ పై విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నాక బలమైన నాయకున్ని పార్టీలో తీసుకరాకుండా ఈటెల రాజేందర్ ఉండడానికి గల కారణం ఏమిటి.? ఈటల రాజేందర్ బిజెపి పార్టీలోకి వచ్చాక ఎంతోమంది బడా నేతలు బిజెపి నాయకులు పార్టీని వీడి వెళ్లిపోయారంటే ఈటల రాజేందర్ పొమ్మనలేక పొగ పెడుతున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా విఫలం చెందారు. కాబట్టి అధికార పార్టీ ప్రజల్లో దూసుకుపోతుందని ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు మాత్రం డమ్మీలుగా ఉన్నారని ప్రజలు అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తా ప్రతిపక్ష నాయకులకు లేకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను దోచుకుని దాచుకుంటారని ఇకనైన ప్రతిపక్ష నాయకులు బీఆర్ఎస్ పార్టీపై పట్టు సాధించాలని బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాల పై పోరాడితే తప్ప రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రజల్లో కి వెళ్లలేరని ఇప్పటికైన కాంగ్రెస్ బిజెపి నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలపై ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్ పార్టీకి ఎదురుగా నిలబడకపోతే బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు అంటున్నారు.

## త్వరలో కొత్త డిజైన్ హుండీలు



తిరుమల (ప్రశ్న న్యూస్) తిరుమల వెంకన్న హుండీలో కొందరు భక్తులు చేతివాటం ప్రదర్శిస్తుండడంతో టీటీడీ కొత్త డిజైన్ హుండీలను తయారు చేయిస్తోంది. దొంగలు లోపలికి చేయి పెట్టకుండా ఆ డిజైన్ రూపొందించారు. వాటిని పరీక్షించాక పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం గంగాళానికి వస్త్రం కట్టి నిర్వహిస్తున్న హుండీలే ఉన్నాయి. ఆ హుండీలో గతంలో ఓ దొంగ చేతివాటం ప్రదర్శించిన కేసు కోర్టు తీర్పు వెలువడింది. కర్నూలు జిల్లా ఆదోనికి చెదిన మహేశ్ హుండీలో లోపలికి చేయి పెట్టి రూ. 500 నోటు కొట్టేశాడు. ఈ దృశ్యం సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో సిబ్బంది అతణ్ని పోలీసులకు అప్పగించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన తిరుపతి రెండో అదనపు జూనియర్ జడ్జి కోటేశ్వరరావు మహేశ్‌కు రెండు నెలల జైలు శిక్షతోపాటు రూ. 100 రూపాయల జరిమానా విధించారు. తిరుమల స్వామి హుండీలో గతంలోనూ దొంగతనాలు జరిగాయి. అయితే మహేశ్ కొట్టేసిన మొత్తమే తక్కువ. 2016లో తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంకు చెందిన అర్జున్ అనే వ్యక్తి రూ. 50 వేలు కాజేశాడు. సుధాకర్‌నాయుడు అనే దొంగ రూ.17,300 నగదును తీసుకున్నాడు. సిబ్బంది పట్టుకోవడంతో వైట్నర్ తాగి అస్వస్థతకు గురయ్యాడు. ఇలాంటి చోరీలాను అరికట్టడానికి టీటీడీ పోస్ట్ బాక్స్ తరహ హుండీలను పరిశీలిస్తోంది.

## యుద్ధ విమానాల ప్లాంట్‌ని సందర్శించిన కిమ్



**మాస్కో (ప్రశ్న న్యూస్):** రష్యా పర్యటనలో ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జొంగ్ ఉన్ శుక్రవారం యుద్ధ విమానాల ఫ్యాక్టరీని సందర్శించారు. కొమ్సొమోల్‌స్క్ ఆన్ అముర్‌లోని ఫ్యాక్టరీలో అత్యంత ఆధునిక ఫైటెర్ జెట్ ఎస్‌యూ–57ను కిమ్ ఆసక్తికరంగా పరిశీలిస్తున్నట్లుగా ఉన్న వీడియోను రష్యా కేబినెట్ విడుదల చేసింది. ఒక ఎస్‌యూ–35 ఫైటెర్ జెట్ ల్యాండ్ అయినప్పుడు కిమ్ చప్పట్లు కొడుతున్నట్లుగా ఉంది. కిమ్ సుఖోయ్ ఎస్‌జే–100 ప్యాసింజర్ విమానాల ప్లాంట్‌ను కూడా సందర్శించారని తెలిపింది. కిమ్ వెంట రష్యా ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ ఉన్నారు.

### మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పరిశీలనలో

# మోతే శోభన్ రెడ్డి

- అమరుల కుటుంబం, ఉద్యమకారుడు గా అవకాశం ఇచ్చే ఛాన్స్
- గ్రేటర్ హైదరాబాదులో మొదటి ఉద్యమ నాయకుడిగా ఉండి పదవులు అనుభవించని మోతే
- మల్కాజిగిరి బరిలో శోభన్ రెడ్డి గట్టి పోటీ ఇవ్వగల నేత
- ఉద్యమ సమయం నుండి కెసిఆర్ కి నమ్మిన బంటు - మైనంపల్లి ఆటో ఇటో అయితే మోతే శోభన్ రెడ్డి బరిలో



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నేతగా కార్మిక నాయకుడిగా కెసిఆర్ కు నమ్మిన బంటుగా ఏ కార్యక్రమం అప్పజెప్పిన ఆ కార్యాన్ని చక్కబెట్టే నాయకుడు గ్రేటర్ హైదరాబాద్ ప్రజల సమస్యలపై పోరాడే నాయకుడిగా ఎంతో మందికి సుపరిచితుడు తెలంగాణ కార్మిక శాఖ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీలో ఉన్నారని ప్రచారం జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మైనంపల్లి హనుమంతరావు కి టికెట్ ప్రకటించిన మైనంపల్లి హనుమంతరావు తన కుమారుడికి రోహిత్ కి మెదక్ టికెట్ కావాలని పట్టుబట్టడంతో అధిష్టానంపై మంత్రి హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అధిష్టానం మైనంపల్లి హనుమంతరావు పక్కన పెట్టినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించిన ఇప్పటివరకు అధిష్టానం పెద్దల్ని కలకపోవడం పార్టీ మారుతారని పుకార్లు షికార్లు కొట్టడం మైనంపల్లి ఇప్పటికీ అధిష్టానం పెద్దల్ని కలవకపోవడం చూస్తుంటే పార్టీ మారుతారని సంకేతాలు కనపడుతున్నాయి. మల్కాజిగిరి నియోజకవర్గం నుండి అమరుల కుటుంబం, ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని ఉద్యమకారులకు గ్రేటర్ హైదరాబాద్ లో టికెట్ ఇవ్వకపోవడం మైనంపల్లి హనుమంతరావు అధిష్టానం పై తిరుగుబాటు చేయడం ఉద్యమకారుడికి కలిసి వస్తుందా అని పార్టీ కార్యకర్తలు మాట్లాడుకోవడం చూస్తుంటే ఉప్పల్ నియోజకవర్గం లో ఉద్యమకారుడు ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి కి అధిష్టానం టికెట్ నిరాకరించడంతో మోతే శోభన్ రెడ్డి ఉద్యమ నాయకుడు తెలంగాణ ఉద్యమంలో అమరుడైన తన తమ్ముడు మోతే రామ్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే.

తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడుగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత గ్రేటర్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడం గ్రేటర్ హైదరాబాదులో ప్రతి నాయకుడితో మంచి సత్సంబంధాలు ఉండడం మోతే శోభన్ రెడ్డికి కలిసి వచ్చే విషయమని పార్టీ పెద్దలు ఆలోచించి నిర్ణయం తీసుకొని మల్కాజిగిరి నియోజకవర్గం నుండి ఉద్యమ నాయకుడికి టికెట్ కేటాయించాలని అధిష్టాన పెద్దలకు కార్యకర్తలు కోరుతున్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి మోతే శోభన్ రెడ్డికి పార్టీ టికెట్ కేటాయిస్తే బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపిస్తామని గ్రేటర్ హైదరాబాదులో ఉద్యమకారుడికి, అమరుడి కుటుంబానికి కేసీఆర్ న్యాయం చేసినట్టు అవుతుందని ఈ సందర్భంగా కార్యకర్తలు అధిష్టాన పెద్దలు మోతే శోభన్ రెడ్డి పేరును ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిష్టానాన్ని కోరుతున్నారు.

### మరోసారి ముదిరాజులను

# మభ్యపెడుతున్న కేసీఆర్

- చేపల మీద మొత్తం హక్కులు మీకే అంటున్న గులాబీ బాస్
- మాకొద్దు చేపల హక్కులు అంటున్న తెనుగోళ్లు
- రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టీకరణ

**నాగర్ కర్నూల్ (ప్రశ్న న్యూస్)** నాగర్ కర్నూల్ జిల్లాలోని పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం అనంతరం సింగోటం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు జిల్లాలో ఉన్న ముదిరాజులకే మొత్తం చేపల హక్కులు కల్పిస్తామని, వారిటే చేపల మీద రైట్స్ ఉంటాయని చెప్పారు. దీంతో ముదిరాజులు మండిపడుతున్నారు. తమ కులాన్ని రాజకీయాల కోసం, ఓట్ల కోసం ఇంకెన్నాళ్లు వాడుకుంటారని భగ్గుమంటున్నారు. తమకు కావాల్సింది చేపలు, రొయ్యలు కాదని, రాజ్యాధికారమని ఆ కులస్థులు డిమాండ్ చేస్తున్నారు.

### గంగపుత్రులతో గొడవలు పడబోం: ముదిరాజులు

సనాతన సాంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రులతో మరోసారి ముదిరాజులు ఘర్షణ పడేలా కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని చురకలు అంటించారు. అన్నదమ్ముల్లాగా కలిసుండే తమను కొట్టుకునే దుస్థితి కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలోనే గంగపుత్రులు, ముదిరాజులు కలిసి దాదాపు 60 లక్షల జనాభాతో వీలైనన్ని సీట్లు గెలిచి రాజ్యాధికారం సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు వెనుకబడిన తమ కులాలను తామే అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఏ పార్టీ ఎన్ని రాజకీయాలు చేసినా, గంగపుత్రులు, ముదిరాజులు ఇకపై గొడవ పడరని చెప్పుకొచ్చారు. రాజకీయాలకు లొంగి ఒకరికొకరం తన్నుకునే రోజులు పోయాయన్నారు. కేసీఆర్ తో సహా అగ్రకులాలకు కావాలంటే ఆ చేపల వృత్తి



తీసుకోవాలని, తమకు మాత్రం ఎమ్మెల్యే, ఎంపీ పదవులను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

### కులం లేదు, మతం లేదు : సీఎం కేసీఆర్

మనకు కులం లేదు, మతం లేదు, జాతి లేదు యావత్ తెలంగాణ 4 కోట్ల బిడ్డలు మన బిడ్డలే. ప్రతి ఇంచు మన భూమే. అంతట నీళ్ల రావాలే. అందరు బాగుపడాలే. ఇయాళ నీళ్ల వచ్చినయ్. రిజర్వాయర్లు వచ్చినయ్. దాంట్ల బ్రాహ్మాండంగా వేల టన్నుల చేపలు పండిస్తం. ఎవలకుపోతయ్ ఆ చేపలు. ఈ జిల్లాల ఉన్న ముదిరాజ్ సోదరులకు మత్స్యకార సోదరులకు వాళ్లకే హక్కులిస్తామని నేను మనవి చేస్తా ఉన్నాను. చేపల మీద రైట్స్ అన్ని వాళ్లకే ఇస్తాం– ముఖ్యమంత్రి కేసీఆర్.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588